


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**ఆర్సీబీపై సన్‌రైజర్స్ ఘనవిజయం..**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 138 | ఆదివారం 24 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

జీవితాంతం గుర్తుండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్



## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



ఆరోగ్యమే మనకు అసలు సిసలు సంపద

యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి

ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని కంద్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు

## హరీష్ రావువి పగటి కలలు

అధికారంలోకి రావడం కల్ల

ఫ్యూచర్ సిటీపై బాధ్యతారాహిత్య ప్రకటన

అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా బిఆర్ఎస్

మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



# ఖరీఫ్‌పై ఎల్‌నినో ఎఫెక్ట్.. రంగంలోకి కేంద్ర ప్రభుత్వం



ఎల్‌నినో కారణంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షపాతం తగ్గుతుందని అంచనా

ముందస్తు చర్యలు చేపట్టిన కేంద్ర వ్యవసాయ శాఖ, రాష్ట్రాలకు ఆదేశాలు

జిల్లాల వారీగా పంటల ప్రణాళికలు, నీటి యాజమాన్యంపై దృష్టి

తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలని సూచన

రైతులు ఆందోళన చెందవద్దన్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

# యాదగిరిగుట్టలో సీఎం పర్యటన



వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

దేశవ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి ఉద్యోగాలు

ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు

19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



# భద్రత, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో సహకారం

**అమెరికాకు భారత్ కీలక భాగస్వామి**

**ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు**

భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా–భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది‘ అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు‘ అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఎఐ డాక్టర్ ద్వారా కూడా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రతి వ్యక్తికి ఒక ఎఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తు చేశారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ కింద ప్రతి ఒక్కరికీ రూ.2.5 లక్షల విలువైన వైద్యం, ఎన్టీఆర్ వైద్య సేవ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.25 లక్షల వరకు ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సిఎం చంద్రబాబు అన్నారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు.

ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు.

సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పనులు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మ్లలెమడుగు, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజెక్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని,

ఆ దిశగా నిరంతరం పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# పత్రిక ప్రకటన

## డాక్యూమెంట్స్ పోయినావి.

నందికొట్కూరు పట్టణం మారుతీనగర్ కు చెందిన బోయ హరీష్ తండ్రి బోయ రాయుడు కి చెందిన **ఇంటి నెంబర్ 15-745** పట్టా కు సంబందించిన లింక్ డాక్యూమెంట్ **:10681/2024 (బోయ రామ నాయుడు తండ్రి మద్దిలేటి )** పత్రాలు 15 రోజుల క్రితం పట్టణంలో మీ సేవా సెంటర్ కు పని నిమిత్తం వెళ్లగా అక్కడ కవర్ లోమరిచిపోయారు. కవర్ నందు వున్నా ఇంటికి సంబందించిన పట్టా లింక్ డాక్యూమెంట్ పత్రాలు **:10681/2024** పోయినాయి. కావున పైన కనపర్చిన వ్యక్తి ఇంటి పట్టా లింక్ డాక్యూమెంట్ పత్రాలు ఎవ్వరికైనా దొరికితే

ఈ క్రింది నెంబర్ కు సంప్రదించండి. బోయ హరీష్ సెల్ **:6281567174.** మారుతీ నగర్, నందికొట్కూరు మున్సిపాలిటీ. నంద్యాల జిల్లా.

# హరీష్ రావువి పగటి కలలు

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. ‘ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

# యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

:దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్స్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ంఎ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.

## భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశంలో మండుతున్న ఎండల గురించి మాట్లాడుతూ.. వేడిగా ఉన్నందున తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించాలనుకుంటున్నానంటూ చమత్కరించారు. అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో భేటీపై ప్రధాని మోదీ స్పందించారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతితోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చలు జరిపామన్నారు. భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి పని చేస్తామన్నారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను పరిష్కరించుకోవడానికి శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

## అంతర్జాతీయ ప్రభావాలపైనే మారకం విలువ

ఎక్స్ఛేంజీ రేట్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం ఉండదని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. రూపాయి విలువ అనేక అంతర్జాతీయ అంశాలు, మార్కెట్‌లపై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యానించారు. దిల్లీలో ఏర్పాటు చేసిన 19వ రోజ్‌గార్ మేళాలో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వం ఎప్పుడూ ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే, రెండు, మూడు రోజులుగా చూస్తే.. రూపాయి బలపడుతుండటాన్ని గమనించవచ్చన్నారు. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ ఇటీవల కనిష్ఠ స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. అయితే, మార్కెట్ సూచీలు పుంజుకోవడం, సానుకూల అంతర్జాతీయ సంకేతాలతో రెండు రోజులుగా రూపాయి కొంత బలపడుతోంది. అమెరికా-ఇరాన్ శాంతి చర్చల పురోగతిపై ఆశలు పనిచేసినట్లు మార్కెట్ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ప్రభుత్వ విప్ పదవికి అరవశ్రీధర్ రాజీనామా పవన్ ఆదేశాలతోనే అంటూ ప్రచారం

: రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ విప్ పదవికి శ్రీధర్ రాజీనామా చేశారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మీద ఇటీవలి కాలంలో పలు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా ఓ వివాహిత మహిళ అరవ శ్రీధర్ మీద చేసిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. దీనిపై జనసేన విచారణ కమిటీని ఏర్పాటు చేయగా.. అరవ శ్రీధర్ తన వివరణ కూడా తెలియజేశారు. అయితే ఆ తర్వాత కూడా బాధితురాలు మరిన్ని వీడియోలు విడుదల చేయటం.. వివిధ అంశాలలో అరవ శ్రీధర్ మీద ఆరోపణలు రావటంతో ఆయన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేసినట్లు

## తెలుగు రాష్ట్రాల్లో మండుటెండలు కొత్తగూడెంలో అత్యధికంగా 47 డిగ్రీలు

తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 46.3 డిగ్రీలు నమోదైంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో.. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటాయి. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో శనివారం 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

## వ్యాపార ఎదుగుదలకు తోడ్పడాలి చార్టెడ్ అకౌంటెంట్లకు కెటిఆర్ హితవు

చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధను తమ వృత్తిలో భాగం చేసుకోవాలన్నారు. గచ్చిబౌలిలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా' స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్సులు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు. సీఏలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సత్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని ఎప్పటికీ మరువకూడదని.. వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.

## ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు టెక్నోరీచ్ సంస్థ సీఈఓ లక్ష్మీకాంత్‌పై కేసు

టెక్నోరీచ్ సంస్థ సీఈఓ లక్ష్మీకాంత్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఉద్యోగాల పేరుతో అభ్యర్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్టు లక్ష్మీకాంత్‌పై ఆరోపణలు వచ్చాయి. ట్రైనింగ్ పేరుతో ఒక్కొక్కరి వద్ద రూ.50 వేల నుంచి రూ.1.5 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. మార్చిలో 80 నుంచి 90 మంది ఉద్యోగులను సంస్థ నియమించు కుంది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా లక్ష్మీకాంత్ వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. ఆఫీస్ అ÷-దదె చెల్లించకపోవడంతో గత నెల 25న కార్యాలయానికి తాళం పడింది. జీతాల కోసం ప్రశ్నించిన ఉద్యోగిని సీఈఓ దూషించడంతో పాటు బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. క్లబ్బులు, పబ్బులకు రావాలంటూ మహిళా ఉద్యోగినిపై ఒత్తిడి చేసినట్టు ఫిర్యాదు వచ్చింది. పెండింగ్ జీతాలు ఇవ్వాలంటే ఒక్కొక్కరు రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు లక్ష్మీకాంత్ గౌడ్‌పై బెదిరింపులు, వేధింపులు, మోసం తదితర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం వివాదాస్పద ఫుట్‌బాల్ శిల్పం కూల్చివేత

కోల్‌కతాలోని ప్రఖ్యాత సాల్ట్ లేక్ స్టేడియం వీవీఐపీ గేటు వెలుపలనున్న వివాదాస్పద ఫుట్‌బాల్ శిల్పాన్ని శనివారం ఉదయం కూల్చివేశారు. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫుట్‌బాల్ శిల్పం కూల్చివేత జరిగినట్టు అధికారులు తెలిపారు. సాల్ట్ లేక్‌లోని వివేకానంద యుబ భారతి క్రీరాంగణ్ గా పేరున్న ఈ స్టేడియం పునరుద్ధరణ కార్యక్రమం 2017లో జరిగింది. ఆ సమయంలో ఫుట్‌బాల్ శిల్పాన్ని ఏర్పాటు చేశారు. నాటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యవేక్షణలో ఈ శిల్పం ఏర్పాటైంది. నడుము వరకూ ఉన్న కాళ్లు, దానిపై ఫుట్‌బాల్, బిశ్వబంగ్లా లోగోతో ఈ శిల్పం నిర్మించారు. అయితే ఈ నిర్మాణం కళాత్మకంగా లేదని, అసహ్యకరమైన ఆకృతిలో అర్థరహితంగా ఉందనే విమర్శలు రావడంతో దానిని తెలగించాలనే నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి నితీష్ ప్రమాణిక్ ఇటీవల ప్రకటించారు. ఆయన మే 17న స్టేడియంలో జరిగిన 'మోహన్ బగాన్ ఈస్ట్ బెంగాల్ డెర్బీ'కి హాజరయ్యారు. మ్యాచ్ అనంతరం ఫుట్‌బాల్ శిల్పం రూపకల్పనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆ శిల్పం పెట్టినప్పటి నుంచి గత పాలకుల పరిస్థితి తిరగబడిందని చాలామంది అభిప్రాయపడినట్టు చెప్పారు.కాగా, ప్రజాపనుల శాఖ సీనియర్ అధికారులతో సంప్రదింపుల తర్వాతే ఫుట్‌బాల్ శిల్పాన్ని తొలగించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్టు క్రీడాశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. పశ్చిమబెంగాల్‌లోని ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు సాల్ట్ లేక్ స్టేడియంతో విడదీయరాదని అనుబంధం ఉందన్నారు. సౌందర్యం, సాంస్కృతిక ప్రాధాన్యలు మేళవించి ఫుట్‌బాల్ క్రీడకు చెందిన ల్యాండ్‌మార్క్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని చెప్పారు. పాత శిల్పం స్థానే ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుని విగ్రహం ఏర్పాటు చేసేందుకు చర్చలు జరుగుతున్నాయని అన్నారు. పశ్చిమబెంగాల్ ఫుట్‌బాల్ వారసత్వం, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచే సింబల్‌ను తామంతా కోరుకుంటున్నామని చెప్పారు.

## బక్రీద్ సెలవు 28కి మార్పు ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్-అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు.

## ఖరీఫ్‌పై ఎల్‌నినో ఎఫెక్ట్.. రంగంలోకి కేంద్ర ప్రభుత్వం

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని, వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (×వీణ) హెచ్చరించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ప్రతి జిల్లాలో అక్కడి పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికలు రూపొందించాలి. ముఖ్యంగా తక్కువ నీటితో, తక్కువ కాలంలో దిగుబడినిచ్చే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల వంటి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించింది. ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కరవును తట్టుకునే విత్తన రకాలను అందుబాటులో ఉంచాలని, విత్తన నిల్వలు, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేసింది.ఈసారి వర్షపాతం దీర్ఘకాలిక సగటులో 92 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని, 35 శాతం వరకు కరవు పరిస్థితులు ఏర్పడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీనిపై ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. “రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు“ అని ఆయన భరోసా ఇచ్చారు. ప్రస్తుతం దేశంలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టాలు సంతృప్తికరంగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశం. కాగా, రుతుపవనాలపై తుది అంచనాను వాతావరణ శాఖ ఈ నెలాఖరులో విడుదల చేయనుంది.

తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28 గురువారం నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి. వాస్తవానికి ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్.. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్-హిజ్జా 10వ రోజు వస్తుంది. ఆ ప్రకారం ముస్లిం పండుగలు చంద్రదర్శనంపై ఆధారపడి ఉంటాయి. అయితే.. ఈసారి దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఒకరోజు ఆలస్యం కావడంతో పండుగ తేదీ మారినట్టు మతపెద్దలు ప్రకటించారు.తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం పండుగ సెలవును 28కి మార్చింది. మే 28న సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మరోవైపు.. మే 28న సెలవు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీచేసింది.

## వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు

పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు ఓ ప్యాట్రన్ ఫాలో అవుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు నాలుగు రోజులకు ఒకసారి పెంచటం జరిగింది. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరల పెంపు మధ్య 4 రోజుల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన అంశంపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును రాత్రి టైంలో అనౌన్స్ చేసేవాళ్లు.. రేపటి ఉదయం పత్రికల్లో ఆ వార్త వచ్చేసింది. ఇప్పుడు ఈ విధానం మారింది. అర్థరాత్రి తర్వాత.. తెల్లవారుజామున ధరల పెంపు ప్రకటన చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల సమయంలోనే ఈ వార్త జనానికి తెలుస్తుంది. పెంచిన ధరలు ఈ ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయని ప్రకటిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు అనేది టీవీల్లో, సోషల్ మీడియాలో చూసి మాత్రమే జనం తెలుసుకుంటున్నారు.

## జాతీయ అవార్డును సైతం తిరస్కరించిన మహోన్నతుడు వేటూరి: అయ్యన్నపాత్రుడు

తెలుగు భాషను ప్రభుత్వాలు గుర్తించడం లేదన్న ఆవేదనతో, తనను వరించిన జాతీయ అవార్డును సైతం తిరస్కరించిన మహోన్నతుడు వేటూరి సుందరరామమూర్తి అని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సినీ గేయరచయిత వేటూరి 16వ వర్ధంతిని పురస్కరించుకుని నిన్న విశాఖపట్నంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆత్రేయ స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె. రామాచారికి ‘వేటూరి సాహిత్య పురస్కారం‘ అందజేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వేటూరి సుందరరామమూర్తిని తెలుగు జాతి ఎప్పటికీ మరచిపోదని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, వేటూరి రాసిన వేల పాటల్లో ప్రతి పాటా ఓ ఆణిముత్యమని, అన్ని రకాల పాటలు రాసి మెప్పించిన గొప్ప కవి అని ప్రశంసించారు. వేటూరి పదాలకు ఎంత మాధుర్యం ఉంటుందో .. ఆయన సతీమణి సీతామహాలక్ష్మి మాటల్లో అంత ప్రశాంతత కనిపించిందన్నారు. వేటూరికి అంతటి పేరు, ప్రజల ప్రేమ రావడం వెనుక ఆమె అందించిన అండ, ఆత్మీయత, సహనం కూడా ఒక గొప్ప కారణమని పెద్దలు చెప్పడం నిజమేనని అనిపిస్తుందన్నారు.

# నంద్యాల బస్టాండ్లో ప్రయాణికులను నిలువు దోపిడీ, ఎండల్ని మించి మండుతున్న ధరలు



**నంద్యాల మే 24 ( నంది పత్రిక) :** నంద్యాల బస్టాండు ఆవరణలోని దుకాణాలలో రేట్ల ధరలు మండిపోతున్నాయి. వేసవికాలంలో ఎండల్ని మించిపోయేలా కూల్ డ్రింక్స్, తిను బండారాల ధరలు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ఉంటున్నాయి. ప్రయాణికుల నుంచి వ్యాపారస్తుల నిలువు దోపిడి సాగుతుందా...? అంటే అవునని వినిపిస్తోంది. నంద్యాల మీదుగా రోజూ కొన్ని వందల బస్సులు వెళుతూ ఉంటాయి. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు బస్టాండ్ కు చేరుకుంటారు. బస్సుల కోసం వేచి చూసే ఆ ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండులో కొనే నీళ్ల నుంచి ఆహార పదార్థాల వరకూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ ప్రయాణికులను మోసం చేస్తున్నారు. నాసిరకమైన తినుబండారాలను విక్రయిస్తూ ప్రయాణికుల ఆరోగ్యంతో సైతం ఆడుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఇదేంటి అని ప్రశ్నిస్తే కూలింగ్ చార్జెస్ అని వారు చెబుతున్నారు. నంద్యాల బస్టాండ్ లోని దుకాణాల్లో అధిక వసూళ్లు, నాసిరకమైన అమ్మకాలపై నంది పత్రిక స్పెషల్ స్టోరీ... నంద్యాల బస్టాండ్ లో మొత్తం 30 వరకు దుకాణాలు ఉండగా ప్రతిరోజూ నిత్యం ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు. ఈ బస్టాండ్ లోని దుకాణాలలో వాటర్ బాటిల్స్, సమోసాలు, మిర్చీలు, చిప్స్, బిస్కెట్ ప్యాకెట్లు ఇతర తిను బండారాలు సహా కూల్ డ్రింక్స్ విక్రయిస్తుంటారు. అసలే వేసవికాలం కావడంతో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు లైట్ స్నాక్స్ తీసుకుందామని తిను బండారాలు కొన్నా, దాహంగా ఉందని కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ కొన్నా.. అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మరోవైపు నాసిరకమైన ఉత్పత్తులను విక్రయిస్తూనే ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నా రని ప్రయాణికులు ఆరోపిస్తు న్నారు. కర్నూలుకు చెందిన ఓ ప్రయాణికుడు బండి ఆత్మకూరు వెళ్లి తిరుగు ప్రయాణం లో నంద్యాల బస్టాండులో దిగి కర్నూలు బస్సు కోసం వేచి చూస్తున్న క్రమంలో దాహం వేసి నంద్యాల బస్టాండ్ లో కూల్ డ్రింక్ తీసుకున్నాడు. కానీ ఎమ్మార్పీ కంటే పది రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. అదేంటి అని అడిగితే ఇక్కడ ఇలాగే విక్రయిస్తామని దుకాణదారుడు అన్నారని ప్రయాణికుడు తెలిపారు. మరో ప్రయాణికుడు నంద్యాల నుండి హైదరాబాదుకు వెళ్లే తన స్నేహితులను బస్సు ఎక్కించేందుకు వచ్చాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్టాండ్ లోని ఓ షాపు వద్దకు వెళ్లి కూల్ డ్రింక్స్ తీసుకోగా ఒక్కో దానిపై పది రూపాయలు ఎక్కువ తీసుకున్నారని తెలిపారు. దీనిపై ప్రశ్నించేవారు లేరా ఎవరైనా అధికారులు చర్యలు తీసుకుంటే బావుంటుందని నంది పత్రిక ప్రతినిధులతో అన్నారు. నాణ్యత విషయానికొస్తే.. ఆహార భద్రత శాఖ వారు ఈ విషయంపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బస్టాండ్లో జరుగుతున్న నిలుదోపిడి, నాసిరకమైన వ్యాపారాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాలంటే వేచి చూడక తప్పదు.



# పేద ప్రజలకు అండ సిపిఐ జెండా

### పేద ప్రజలకు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు పోరాటం ఆగదు

### కె ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి



**నంద్యాల ప్రతినిధి. మే 23. (నంది పత్రిక ):** నందమూరి నగర్ లోని ఇంటి స్థలాల అర్జీదారుల సమావేశం నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్ సా అధ్యక్షతన నిర్వహించంతరం 37 వ వార్డు ససివాలయ అధికారి వాసవికి వీఆర్వో వెంకటేశ్వర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన నందమూరి నగర్ లో దాదాపు 350 ఇంటి స్థలాల వ్యక్తిగత అర్జీలు 37 వ వార్డులో ఇప్పించడం జరిగింది.ఇంతవరకు అతిగతి లేదు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల అర్జీదారులు అబ్దుల్ జమాల్. రహిజా,పర్వీన్,హుస్సేన్ బి,హబీబున్,రోజా తో పాటు 40 మంది పాల్గొనడం జరిగింది.



# రాజకీయాలకు అతీతంగా ఆటోనగర్ సంక్షేమానికి కృషి





### ఆటోనగర్ పై ఇతరులు జోక్యం చేసుకుంటే సహించే ప్రసక్తే లేదు మంత్రి ఫరూక్ హెచ్చరిక

### ఆటోనగర్ అభివృద్ధికి రూ. 10 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు

### ఆటోనగర్‌లో సెంట్రల్ లైటింగ్, మౌలిక వసతుల కల్పనకు హామీ

**నంద్యాల సిటీ బ్యూరో మే 23 ( నంది పత్రిక )** నంద్యాల ఆటోనగర్ అభివృద్ధికి మరియు రాత్రింబవళ్లు కష్టపడే ఆటోనగర్ కార్మికుల సంక్షేమానికి తాము రాజకీయాలకు అతీతంగా కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. శనివారం నంద్యాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఆటోనగర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, సమాజంలో ఆటోనగర్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమైనదని, వారి శ్రమను గుర్తించి ప్రతి ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ఆటోనగర్ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన, రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ. 10 కోట్ల వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేశామని, ఈ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రి గారిని మరియు సంబంధిత మంత్రులను కలిసి నిధుల కొరకు చర్చించినట్లు తెలిపారు. గతంలో ఆటోనగర్ కార్మికులకు కేటాయించిన స్థలాల విషయంలో పెరిగిన ప్రస్తుత మార్కెట్ ధరలను (మార్కెట్ వాల్యూ) పరిగణనలోకి తీసుకుని, కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరికీ న్యాయం జరిగేలా చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఆటోనగర్ కు అనుకూలంగా ఉండేలా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, ఇతర కనీస సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. తాము ఎప్పుడూ ఆటోనగర్ కార్మికుల సంక్షేమం విషయంలో రాజకీయం చేయలేదని, కేవలం కార్మికులకు మేలు చేయడమే తమ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. నేను ఆటోనగర్ ఏర్పాటు చేసేటప్పుడు ఇప్పుడు మాట్లాడే వ్యక్తులు ఎవరు అప్పుడు రాజకీయాల్లో లేరని ఇది వారు గమనించాలన్నారు . ఆటోనగర్ అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని నేను మంత్రిగా ఉన్నప్పుడు అన్ని విధాలుగా ఆటోనగర్ ని అభివృద్ధి చేశానని తెలిపారు ఇప్పుడు కూడా అభివృద్ధి చేస్తున్నామని ఆటోనగర్ పై ఇతరులు జోర్గం చేసుకుంటే సహించ ప్రసక్తే లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వాల కంటే మిన్నగా కార్మికుల ప్రయోజనాలను కాపాడతామని భరోసా ఇచ్చారు.

# జొన్న రైతులకు అండగా వైకాపా యువజన విభాగం తరుపున మూడవ రోజు అన్నదానం



**నంద్యాల సిటీ బ్యూరో మే 23 ( నంది పత్రిక )** గత మూడు రోజులుగా స్థానిక గోదాముల వద్ద పడిగాపులు కాస్తున్న జొన్న రైతులకు వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో శనివారం నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి గారు భోజన వసతి కల్పించారు. రైతులు తిండి తిప్పలు మానేసి గోదాముల వద్దే బండ్లు నిలుపుకొని ఇబ్బందులు గమనించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా వారిని తక్షణమే ఆదుకోవాలని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని అధికారులు కోరడమైనది.దీనిపై స్పందించిన జిల్లా వైకాపా యువజన విభాగం నేతృత్వంలో రైతులకు మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దల చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ అన్నదాతల కష్టాలను గుర్తించి అండగా నిలవడమే తమ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సూర్య నారాయణ రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోపవరం జయప్రకాష్ నారాయణ రెడ్డి,కొణిదేడు మధుసూదన్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం






### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మే 23 ( నంది పత్రిక )**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" శనివారం నంద్యాల పురపాలక సంఘం పరిధిలో ఘనంగా ప్రారంభమైంది. నంద్యాల పట్టణంలోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన గాంధీ చౌక్ లో గల కూరగాయల మార్కెట్ పరిసరాలలో ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మంత్రివర్యులు స్వయంగా చేతిలోకి చీపురు పట్టి, మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థలలో (ఖూదీ) నేటి (మే 23) నుండి జూన్ 20, 2026 వరకు నెల రోజుల పాటు ఈ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.

పట్టణాల్లోని అంతర్గత రహదారులు, మురుగు కాలువలు (డ్రైన్లు) మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే మార్కెట్ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే ఈ వినూత్న కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. "శుభ్రమైన రోడ్లు – శుభ్రమైన డ్రైన్లు – స్వచ్ఛమైన పరిసరాలు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా కదలాలని, నంద్యాల పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు పురపాలక అధికారులు, సిబ్బంది, వ్యాపారస్తులు మరియు స్థానిక ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించి భాగస్వాములు కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# 17 ఏళ్లకే అంపైర్‌గా అరంగేట్రం... క్రికెట్ కుటుంబం నుంచి కొత్త తరం!

కేరళలోని త్రిస్సూర్ ఆత్రేయ క్రికెట్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం జరిగేది కేవలం ఓ సాధారణ మ్యాచ్ కాదు. అది 17 ఏళ్ల నమ్రతా వినోద్ జీవితంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. అంపైరింగ్ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఆమె, ఈ మ్యాచ్‌తో అధికారికంగా అంపైర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించబోతోంది. త్రిచూర్, పాలక్కాడ్ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ కమిటీల మధ్య జరిగే ఈ మ్యాచ్‌కు ఆమె అంపైర్‌గా వ్యవహరించనుంది. నమ్రత కుటుంబానికి క్రికెట్‌తో విడదీయరాని బంధం ఉంది. ఆమె తల్లి నికేత కేరళ మాజీ మహిళా క్రికెటర్, సెలక్షన్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేశారు. అలాగే, నమ్రత అత్త (తండ్రి సోదరి) విలాసిని నాయర్ కూడా కేరళకు ప్రాతినిధ్యం వహించి, ప్రస్తుతం సదరన్ రైల్వే కోచ్‌గా ఉన్నారు. ఇంతటి క్రికెట్ నేపథ్యం ఉన్నప్పటికీ, నమ్రత ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎంతో ధీమాగా కనిపిస్తోంది. "ఇందులో పెద్ద విషయమేముంది? టెన్షన్ పడితే పనులు మరింత క్లిష్టంగా మారతాయి. అందుకే నేను ప్రశాంతంగా ఉండటానికే ఇష్టపడతాను" అని నమ్రత నవ్వుతూ చెప్పింది. అయితే, ఆమె తల్లి నికేత మాత్రం కాస్త ఉత్కంఠగా ఉన్నట్లు తెలిపారు. "ఒక క్రికెట్ మ్యాచ్‌లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో నాకు తెలుసు కాబట్టి కొంచెం టెన్షన్‌గా ఉంది. కానీ, నమ్రత ధైర్యంగా ఉండటం సంతోషాన్నిస్తోంది" అని ఆమె అన్నారు.

నంది పత్రిక

ఆదివారం 24 - 05 -2026

# నంద్యాల రైతుల ఆవేదనకు అండగా వైఎస్సార్ సిపి..





## కేంద్ర వేర్ హౌస్ వద్ద రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్న వైయస్సార్సీపి. నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ ఇషాక్ భాషా , పార్టీ నాయకులు..!!!

**నంద్యాల సిటీ బ్యూరో మే 23 ( నంది పత్రిక )** నంద్యాల కేంద్ర వేర్ హౌస్ వద్ద జొన్నల కొనుగోళ్లలో జరుగుతున్న అన్యాయానికి నిరసనగా రైతులు చేపట్టిన ఆందోళనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు..కేవలం టిడిపికి సంబంధించిన రైతుల వద్ద నుంచే జొన్నలను కొనుగోలు చేస్తూ, ఇతర రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు..

మొదట రైతుల వద్ద జొన్నలను కొనుగోలు చేస్తామని చెప్పి, ప్రస్తుతం ట్రక్ షీట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి చూస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు...రైతుల సమస్య తెలుసుకున్న వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మరియు ఎమ్మెల్సీ ఇషాక్ భాషా కేంద్ర వేర్ హౌస్ వద్దకు చేరుకుని రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు... రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ..!!! వైఎస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతు వద్ద పంటను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ, టిడిపి అనుకూల రైతులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.. అనంతరం నంద్యాల కలెక్టర్ కార్యాలయము వెళ్లి ఏవో గారికి వినతిపత్రం అందజేసిన నాయకులు..

జిల్లాలో జొన్న పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జొన్నల కొనుగోలు ప్రక్రియ నిలిచిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి రైతు వద్ద జొన్నలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు... ముఖ్యంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల జొన్నలు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాభవంతో కొందరు రైతులకు మాత్రమే అవకాశం కల్పించడం అన్యాయమని మండిపడ్డారు. రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు... వెంటనే ప్రతి రైతు వద్ద జొన్న పంటను కొనుగోలు చేసి ట్రక్ షీట్లు ఇవ్వాలని, లేకపోతే రైతుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి .

# బేతంచెర్ల అర్బన్ లో స్వచ్ఛ సర్వేక్షన్ స్వర్ణ ఆంధ్ర --స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు

### ప్రకటన విడుదల చేసిన బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్.



**బేతంచెర్ల మే 23 ( నందిపత్రిక ).** బేతంచెర్ల అర్బన్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా, మే - 23, 2026 శనివారం నుండి జూన్-19,2 026 వరకు అంటే 4 వారాలు వివిధ దశల కార్యక్రమాలుతో,పట్టణము యందు అన్ని ప్రాంతాలలో పూర్తి పరిశుభ్రత ప్రక్రియ కార్యక్రమానికి (ఆపరేషన్ క్లీన్ స్వీప్ ) శ్రీకారం చుట్టనున్నట్లు బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి.హరిప్రసాద్ ప్రకటన ద్వారా తెలియజేశారు. మే-23 నుండి మే-29 వరకు మూత్ర విసర్జన మరియు రోడ్డు ప్రాంతాల యందు పరిశుభ్రత కార్యక్రమాలు, మే-30 నుండి జూన్-5 వరకు మధ్య మోతాదు కాలువలు మరియు పెద్ద కాలువల యందు పరిశుభ్రత కార్యక్రమాలు, జూబి-6 నుండి జూన్-12 వరకు నివాసపు మరియు వ్యాపార సంస్థలు నుండి పూర్తి చెత్త సేకరణ కార్యక్రమాలు, జూన్-13 నుండి జూన్-19 వరకు చెత్త నిల్వ ప్రాంతాల నుండి పూర్తి చెత్త ఎత్తివేత కార్యక్రమాలు జరుగుటకు ప్రభుత్వం వారు అదేశించియున్నారని కమీషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ యందు గల అన్ని ఎన్.జి.ఓ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, అన్ని రకాల వ్యాపార యజమానులు,ఫ్యాక్టరీ యజమానులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# లక్ష 20 వేలు విలువ చేసే రెండు వరి గడ్డి వాములు దగ్ధం.



**బేతంచెర్ల మే 23 ( నందిపత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన పుల్లగుమ్మి మనోహర్ అనే రైతుకు చెందిన రెండు పెద్ద వరి గడ్డి వాములు అగ్ని ఆహుతికి గురయ్యాయి. వీటి విలువ సుమారు ఒక లక్ష 20 వేలు రూపాయలు ఉంటుందన్నారు.ఈ విషయం డోన్ అగ్నిమాపక కేంద్రంనకు సమాచారం శనివారం ఇవ్వడం జరిగింది. అగ్ని మాపక కేంద్రం అధికారి రంగస్వామి గౌడ్, అగ్ని మాపక సిబ్బంది వారి ఆధ్వర్యంలో మంటలను పూర్తిగా ఆర్పి వేయడం జరిగింది. కాలిపోయిన వాసన వల్ల పశువులు ఏ మాత్రము కూడా కాలిన పశు గ్రాసాన్ని తినవు. దిక్కుతోచని స్థితిలో రైతు పుల్ల గుమ్మి మనోహర్ దీన స్థితిలో నిలబడి పోయాడు. ప్రభుత్వం సహాయం చేయాలని కోరుకొను చున్నాడు.

## గూడూరు మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడి గడ్డివాము దగ్ధం పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ గూడూరు మండల అధ్యక్షులు కురువ వెంకటేష్ గడ్డివాములను నిన్న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు.ఈ విషయాన్ని మండల అధ్యక్షులు కురువ వెంకటేష్, కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ కి తెలిపారు.సమాచారం తెలుసుకున్న వెంటనే పరిగెల మురళీకృష్ణ పొన్నకల్ గ్రామానికి చేరుకుని గడ్డివాములను పరిశీలించి కురువ వెంకటేష్‌ను పరామర్శించి "నీకు పార్టీ అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ మాట్లాడుతూ కురువ వెంకటేష్ బీజేపీ పార్టీలో కీలకంగా ఎదుగుతున్నాడని,అతని ఎదుగుదలను ఓర్చుకోలేని కొందరు వ్యక్తులు గత నెలలో ఆయన పొలంలోని మోటార్లను దొంగిలించారని తెలిపారు. ఆ ఘటన మరువకముందే నిన్న రాత్రి గడ్డివాములను తగలబెట్టడం బాధాకరమని అన్నారు.ఇలాంటి ఘాతుకాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారి గూడూరు మండల తాసిల్దార్ వెంకటేష్ నాయక్ కి మరియు కోడుమూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ తాబ్రెజ్ కి పరిగెల మురళీకృష్ణ సూచించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకుడు వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీ నాయుడు,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయుడు,కె. జానీ,గూడూరు పట్టణ అధ్యక్షులు బోజుగు రామాంజనేయులు,బీజేపీ పార్టీ నాయకులు మల్లేష్,గజేంద్ర గోపాల్,బోయ శివ,షేక్ హుజెఫా మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ లో వేసవి సెలవులు పొడిగింపు

**నంద్యాల మే 24 ( నంది పత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులకు భారీ శుభవార్త. వేసవికాలంలో ఎండలు దంచికొడుతుండడంతో ప్రత్యేక సెలవులను ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. తీవ్ర వడగాల్పులు వీస్తుండడంతో పలు ప్రాంతాల్లో నిప్పులు చిమ్మినట్టు ఎండ తీవ్రత ఉండడంతో ప్రభుత్వం స్పందిస్తూ.. స్థానికంగా సెలవులు ఇవ్వాలని సూచించింది. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఎండల తీవ్రత అధికమైతే సెలవులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చారు.రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. తీవ్ర వడగాల్పులపై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తత ప్రకటించాలని.. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నచోట స్థానికంగా సెలవుల ప్రకటించాలని సీఎం చంద్రబాబు అధికార యంత్రాంగానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి.. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని అధికారులకు సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని ఆదేశించారు. తీవ్రస్థాయి ఎల్ నినో కారణంగా వడగాలుల తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని




సీఎం చంద్రబాబు ఆదేశించారు. వడగాలుల నుంచి ఎలా రక్షించు కోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని.. సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని.. ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1,349 హీట్ షెల్టర్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామని.. మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగానికి సీఎం సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగు నీటి కొరత రాకుండా చూడాలని.. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# దళిత క్రైస్తవులను బిసి-సి జాబితా నుండి తొలగించండి కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డెడికేటెడ్ కమిషన్ సదస్సులో దళిత క్రైస్తవులను బీసీ-సీ జాబితానుండి తొలగించాలని రాజీవ్ రంజన్ మిశ్రా,ఐఏఎస్ (రిటైర్డ్) చైర్మన్, డెడికేటెడ్ కమిషన్, వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన కుల వివక్ష, సామాజిక వెనుకబాటుతనం పోనందున దళిత క్రైస్తవులను బీసీ-సి జాబితా నుండి తొలగించి ఎస్సీ జాబితాలో తిరిగి చేర్చాలని కోరుతున్నాము చారిత్రక నేపథ్యం 1950 రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు మాత్రమే ఎస్సీ హోదా పరిమితం చేయబడింది. దీని వలన



క్రైస్తవ మతంలోకి మారిన దళితులు తరతరాలుగా అనుభవిస్తున్న కుల వివక్ష ఉన్నప్పటికీ ఎస్సీ హక్కులు కోల్పోయారు.ప్రస్తుత పరిస్థితిదళిత క్రైస్తవులు ప్రస్తుతం బీసీ-సి కేటగిరీలో ఉన్నారు. కానీ వాస్తవానికి వారు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఇప్పటికీ అణగారిన స్థితిలోనే ఉన్నారు.

మతం మారినంత మాత్రాన గ్రామాల్లో, సమాజంలో కుల వివక్ష, అంటరానితనం పోలేదు. రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సు 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలను కూడా ఎస్సీ జాబితాలో చేర్చాలని స్పష్టంగా సిఫార్సు చేసింది. మతంతో సంబంధం లేకుండా కులం ఆధారంగా వివక్ష ఉందని కమిషన్ గుర్తించింది. కావున దళిత క్రైస్తవుల సామాజిక స్థితిగతులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వారిని బీసీ-సి జాబితా నుండి తొలగించి తిరిగి ఎస్సీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయగలరని కాంగ్రెస్ పార్టీ తరపున కోరుచున్నాము అని అన్నారు.

## గుట్టపాడు సిగచి మందుల పరిశ్రమ కు సంబంధించిన అనుమతులు వెంటనే రద్దు చేయండి ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక నాయకులు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఓర్వకల్ మండలం గుట్టపాడు సిగచి భారీ మందుల పరిశ్రమ ను కర్నూలు ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక నాయకులు సందర్శించడం జరిగింది ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో దగ్గర ఏర్పాటు చేయబోయే సిగాచి భారీ మందుల తయారీ పరిశ్రమ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సందర్శించడం జరిగినది ప్రస్తుతానికి సిగాచి పరిశ్రమ పనులు ఆగినప్పటికీ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు మాత్రం యధావిధిగా కొనసాగుతా ఉన్నాయని ఈ పరిశ్రమ రావడం ద్వారా చుట్టుపక్కల గ్రామాలన్నీ కూడా ఆ పరిశ్రమ ద్వారా వచ్చే విషవాయువులను పీల్చడం ద్వారా లేకుంటే నీటిలో కలుశీతం కావడం ద్వారా ప్రజల ఆరోగ్యాల పూర్తిగా దెబ్బతిని మానవుడి మనవుడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నది కనుక తక్షణమే సిగాచి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని ఈరోజు చిగాచి పరిశ్రమ స్థలాన్ని పరిశీలించడం జరిగినది పరిశ్రమ స్థలాన్ని సందర్శించిన వారిలో ప్రజాస్వామ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బస్తిపాడు రామకృష్ణారెడ్డి రాయలసీమ విద్యావంతుల వేదిక నాయకులు భాస్కర్ రెడ్డి కల్లూరు రైతు సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ఓర్వకల్లు మండల రైతు సంఘం కార్యదర్శి సుధాకర్ రైతు నాయకులు మహేష్ సిఐటియు నాయకులు షాజహాన్ ఓం శాంతి కార్యకర్త వెంకటేశ్వర్లు పరిశ్రమ స్థలాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు గతంలో తెలంగాణ రాష్ట్రంలో సిగాచి పరిశ్రమ లో గ్యాస్ లీకేజీ వందల మంది ప్రాణాలను బలికున్న చిగాసి పరిశ్రమ యాజమాన్యం కర్నూల్లో మరి అదే పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి సిగాచి పరిశ్రమకు ఇచ్చిన అనుమతులు అన్నిటిని రద్దు చేయాలన కాంపౌండ్ వాల్ నిర్మాణం జరుగుతున్నది. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రజలకు హాని చేసే ఇంతటి భారీ మందుల పరిశ్రమ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం ప్రజావ్యతిరేకం అని దాన్ని తాము ప్రజల మద్దత్తు తో పోరాడుతామని వారు తెలిపారు.



# డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు వినతిపత్రం సమర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక**కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ ను కలిసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం లీడర్స్ తో కలిసి జనగణనలో సమగ్రంగా కులగణన జరపాలని , బీసీ రిజర్వేషన్ ఏ ,బి ,సి ,డి లుగా వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై వై నాగేశ్వరావు యాదవ్ సమర్పించు విజ్ఞాపన పత్రము సమర్పించారు గతంలో కాకా కాలేల్కర్, మురళీధరరావు, బి.పి.మండల్ కమీషన్లు, వెనుకబడిన తరగతుల కు చెందిన ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసి, సామాజిక -రాజకీయ-ఆర్థిక రంగాలలో వారి సంక్షేమం-అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాలకు నివేదికలు సమర్పించిన విషయం మనకు తెలుసు ముందుగా జాతీయ వివిధ రాష్ట్రాల స్థాయిలలో వెనుకబడిన తరగతులకు చెందిన ఓబీసీ లు జనాభా పరంగా మొత్తంగానూ, వివిధ ఓబీసీ కులాల పరంగా, గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు ఎంతమంది ఉన్నారనేది జనగణనలో సమగ్రంగా కులగణన చేసిన నాడే తెలుస్తుంది. ఓబీసీల అధ్యయనానికై గతంలో నియమించిన కమిషన్లన్నీ వివిధ రాష్ట్రాల స్థాయిలలో గాని దేశ స్థాయిలో గాని ఓబీసీల జనాభా 52 శాతం గా ఉందని తెలియజేయడం జరిగింది. 1881 నుండి 1931 వరకు బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం జనగణనతో పాటు సమగ్రంగా కుల గణన జరిపింది. కానీ 1931 తరువాత నేటి వరకు సమగ్రంగా కుల గణన జరగలేదు. బీసీల వాస్తవిక జనాభా మొత్తం గణన తెలియకుండా ఎంతెంతని వారి సంక్షేమం-అభివృద్ధి కోసం ఆర్థికపర రాయితీలు-రిజర్వేషన్లు ప్రభుత్వాలు కేటాయించగలుగుతాయి?.. మొత్తం ఓబీసీలకు గాని-ఆయా ఓబీసీ కులాలకు విడివిడిగా గాని వారి ఖచ్చిత జనాభా తెలియకపోతే విద్య-ఉద్యోగాలు-స్థానిక సంస్థలు, భవిష్యత్తులో చట్టసభలలో ఎవరెవరికని ఎంతెంతని రిజర్వేషన్లు కేటాయించగలుగుతారనేది అర్థం కాని విషయము.

73,74 రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయితీలు-మునిసిపాలిటీలకు స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులైన ఓబీసీలకు 243(ఱ)(6),243(ు)(6) రాజ్యాంగ ప్రకరణల ద్వారా రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. కానీ ఆ ప్రకరణలలో ఎస్సీ ఎస్టీల వలెనే జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు ఓబీసీలకు కూడా ఇవ్వాలని స్పష్టత లేకపోవడం కారణంతో రకరకాల శాతాలతో స్థానిక సంస్థలలో ఓబీసీలకు వివిధ రాష్ట్రాలు వివిధ రకాల శాతాలతో అమలు జరుపుతూ వస్తున్నాయి. అనాదిగా ఓబీసీలు కూడా ఎస్సీ ఎస్టీల వలనే భారతీయ మనువాద సమాజంలో ఇంకనూ కూడా అణచివేత-పీడన-దోపిడీలకు గురవుతూనే, అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడి ఉన్నారనేది నిర్వివాదాంశం. ఇంకను ఓబీసీలు యాచక,సంచార, అర్ధసంచార తెగలు గాను, రజక, నాయి బ్రాహ్మణ వంటి సేవావృత్తులు కొన్ని జాతులు నిర్వహిస్తుండగా, కుమ్మరి,కమ్మరి, గీత,నేత వంటి సామాజిక వృత్తులు నిర్వహించే నిమ్న కులాలవారుగా ఇప్పటికీ సామాజిక సేవలు అందిస్తూ వస్తున్నారు. అనాదిగా ఓబిసి జాతులన్నీ దేశంలో శ్రామిక వర్గంగా- ఉత్పత్తి కులాలుగా ఉంటూ దేశాభివృద్ధికి దోహదపడుతూ వస్తున్నాయి. కానీ తాము మాత్రం అనాదిగా అన్నింట వివక్షతులను ఎదుర్కొంటూ, భూమి విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అన్ని రకాల సంపదలకు మరియు పదవులు హోదాలు కనీస గౌరవానికి కూడా నోచుకోకుండా అన్నింటికీ దూరం కాబడి వెనుకబడిన జాతులుగామిగిలిపోయాము. ఇప్పుడు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ ఓబీసీలకు విద్యా- ఉద్యోగాలలో కేంద్ర ప్రభుత్వం 27 శాతం-రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రిజర్వేషన్లు ఏ బి సి డి వర్గీకరణతో అమలు జరుపుతున్నాయి. స్థానిక సంస్థల రిజర్వేషన్ లలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేసి బాగా వెనుకబడిన తరగతులైన ఎంబీసీలకు సామాజిక న్యాయమందించగోరుచున్నాము. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు స్థానిక సంస్థల ఎన్నికలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిపినవి. గత వైసిపి ప్రభుత్వ హయాంలో హైకోర్టు ఎస్సీ ఎస్టీ బీసీ లకు చెందిన మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించాయనే సుప్రీంకోర్టు ఆర్డర్ నెపం చూపి,గత 34 శాతం రిజర్వేషన్లు కూడా బీసీలకు దక్కకుండా అన్యాయం చేసి 24 శాతంతోనే ఎన్నికలు జరిగిన విషయం మనకు తెలుసు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసి కూడా, సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితిని మొత్తం రిజర్వేషన్లు మించాయనే కారణంగా అతి తక్కువ 22 శాతంతోనే ఎన్నికలు జరిపించడం తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్లు పెంచబడాలంటే సుప్రీంకోర్టు మూడు మార్గదర్శకాలను ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ పేరిట సంతృప్తికరంగా అమలు జరపాల్సిఉన్నది. ఆ మార్గదర్శకాల మేరకు ముందుగా బీసీల జీవనస్థితిగతుల అధ్యయనంతో పాటు ఈసారి జన గణనతో పాటు సమగ్ర కులగణన జరిపి,బీసీ కులాల ఖచ్చితమైన జనాభా లెక్కల ఎంపిరికల్ డేటాను సేకరించాల్సి ఉన్నది. అందుకు (1). డెడికేటెడ్ కమిషన్ నియామకం జరపాలి.(2). ఆ కమిషన్ చేత జనగణన తో పాటు సమగ్రంగా కులగణన జరిపి బీసీల ఖచ్చితమైన ఎంపిరికల్ డేటాను సేకరింపజేయాలి.(3) ఆపై మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా బీసీల రిజర్వేషన్లు పెంచబడాలంటూ సుప్రీంకోర్టు తెలియజేసింది. ఎలాగూ ఎస్సీ ఎస్టీలకు వారి జనాభా దామాషా మేరకు రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు పెంచాల్సి ఉన్నది. అంటే గతంలో ఉన్న ఎస్సీ ఎస్టీల జనాభా దామాషా మేరకు ఉన్న 22 శాతం మొత్తం రిజర్వేషన్లు ఈనాటికి వారి పెరిగిన జనాభా దామాషా మేరకు ఆయా రాష్ట్రాలలో 28 నుండి 32 వరకు ఆ రెండు వర్గాల మొత్తం రిజర్వేషన్లు పెరిగి ఉన్నాయి. ఒకవైపు ఇలా ఉండగా మరోవైపు సుప్రీంకోర్టు 50 శాతం పరిమితి విధింపు, బీసీల రిజర్వేషన్ల పెంపుకు ప్రధాన అవరోధంగా ఉన్నది.ఈ తరుణంలో 2024 ఎన్నికలలో రాష్ట్ర ఎన్డీఏ కూటమి ఇచ్చిన వాగ్దానాల మేరకు స్థానిక సంస్థలకు 34 శాతం, చట్టసభలకు 33 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు జరపడం అసాధ్యం.అనాదిగా మోసపోతూ సామాజిక అన్యాయాలకు-ఆర్థిక దోపిడీకి గురవుతూ వస్తున్న బీసీలు ఇంకెంతకాలం ఇలా రాజకీయంగా బలి పశువులం కావాలో తమరే తెలియజేయాలి. అందుకే ముందుగా సుప్రీం 50 శాతం పరిమితి ఎత్తేయబడేలా పార్లమెంటు చే రాజ్యాంగ సవరణ చేపించి, బీసీ రిజర్వేషన్లను రాష్ట్రంలోని బీసీల జనాభా దామాషా మేరకు ఎంతైనా పెంచుకునేలా, అలా



రాష్ట్ర ప్రభుత్వం పెంచుకున్న చట్టబద్ధ రిజర్వేషన్లకు రాజ్యాంగ-న్యాయపరచిక్కులు అడ్డు రాకుండా రాజ్యాంగం షెడ్యూల్-9 లో పెట్టించేలా తమరు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని డబల్ ఇంజన్ సర్కారు దృష్టికి మా విజ్ఞాపనను తీసుకెళ్లి సహకరించగలరు.సుప్రీం కోర్టు ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ ను సంతృప్తికరంగా పూర్తి చేసేందుకు తొలిగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం:3 ప్రకారం తమరి నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్ నియామకం జరిగింది. కానీ ఆ జీవోలో కేవలం బీసీ కులాల జీవన స్థితిగతులను అధ్యయనం చేసి 45 రోజుల్లో నివేదిక ఇవ్వాలని మాత్రమే ప్రభుత్వం కోరినట్లు మాకు మీడియా ద్వారా తెలిసింది. జనగణన రెండు దశలలో జరుగుతుందని, తొలి దశలో గృహ గణన, మలిదశలో జరిగే జన గణనతో పాటే కుల గణన జరుగుతుందని తెలియజేశారు. కానీ తొలి దశలో జరిగే గృహ గణనలో ఎస్సీ ఎస్టీలతోపాటు బీసీల గృహ గణన చేసేలా కేంద్రం పంపిన జన గణన ఫార్మేట్లో లేకపోవడాన్ని బిసి సంఘాలు గర్హిస్తున్నాయి. సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ ను సక్రమంగా పూర్తి చేసేందుకు జనగణనలో బీసీల సమగ్ర కులగణనను చేపించాలని గాని, వచ్చిన ఎంపరికల్ డేటా మేరకు రిజర్వేషన్లు ఎంత పెంచాలనే బాధ్యతలను తమరి కప్పగించినట్లు మీడియా ముఖంగా మాకు తెలియజేయలేదు. కావున మా బీసీ సమాజమందు దయవుంచి అన్ని బీసీ కులాల జన గణనను సక్రమంగా కులాల వారీగాను-మొత్తం బీసీ వర్గం గాను గ్రామం నుండి రాష్ట్రం వరకు సేకరించి,ఆయా స్థాయిల పాలనా నోటీసు బోర్డులలో కుల గణన వివరాల నుంచి,ఆయా స్థాయిల బీసీ సంఘాల నాయకులు-కార్యకర్తలు- మొత్తం బీసీ సమాజం సంతృప్తికర ఆమోదం పొందేలా తమరి ద్వారా కృషి జరగాలనికోరుకుంటున్నాము. ఆ మేరకు అన్ని స్థాయిల విడివిడి బీసీ కులాల లేదా మొత్తం బీసీల జనాభా యొక్క ఎంపరికల్ డేటా తమరి నాయకత్వంలో శాస్త్రీయంగాను-నిష్పాక్షితంగాను జరగాలని కోరుకుంటున్నాము. ఆ డేటా మేరకు సుప్రీం ట్రిపుల్ టెస్ట్ ఆర్డర్ మేరకు 50 శాతం మించని రీతిలో ఏ శాతం మేరకు బీసీ రిజర్వేషన్లు పెంచవచ్చో ప్రభుత్వానికి నివేదికను తమరు సమర్పించాల్సి ఉన్నది. అంతవరకు తమరు పూర్తిచేసే కర్తవ్యానికి తోడు మేము పైన విజ్ఞప్తి చేసిన మేరకు సంపూర్ణంగా మా బీసీలకు న్యాయం జరిగేలా, స్థానిక సంస్థలు- చట్టసభలలో జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా కృషి చేయగలందులకు కోరుకుంటున్నాముఅంతేకాకుండా స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్ల లో బీసీ ఈ క్యాటగిరి ప్రకారం మైనారిటీలకు (ముస్లిమ్స్ ) విద్యాపరంగా ,ప్రభుత్వ ఉద్యోగాలపరంగా నాలుగు పర్సెంట్ రిజర్వేషన్. కానీ రాజకీయ రిజర్వేషన్ ఇవ్వకున్నా పొందుతున్నారు. కాబట్టి ఇది రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మనవి.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జిల్లా జాతీయ నాయకులు అనేకమంది పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

## - హార్టికల్చర్ ఆఫీసర్ కే చందన



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మండలంలోని దుద్యాల గ్రామంలో శనివారం ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు హార్టికల్చర్ ఆఫీసర్ కే చందన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఆయిల్ పామ్ పంట సాగులో ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనాలను వివరించారు ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతుకు 1 ఎకరాకు 50 మొక్కలు చొప్పున సంవత్సరం వయసుగల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు ఒక హెక్టార్కుకు 10,500/- రూపాయలు చొప్పున ఆయిల్ పామ్ పంటకాయ ఖర్చులకు అంతర్పంట సాగు కొరకు ప్రోత్సాహకగా అందిస్తామన్నారు ఆయిల్ పామ్ మొక్కలు సాగు చేసుకుంటే 4 వ సంవత్సరం నుండి దిగుబడినిస్తూ 25 సంవత్సరాలు పాటు ఎగరానికి 12 నుంచి 16 టన్నుల దిగుబడినిస్తుందని సంవత్సరానికి 1,50,000 రూపాయలు నుండి 2,70,000 రూపాయలు ఎకరానికి ఆదాయం పొందవచ్చునన్నారు. ఈ పంటను సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలి ఆసక్తిగల రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రాలలో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందించగలనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ, ఉష,పతాంజలి మేనేజర్ ఎస్ రమణారెడ్డి , రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు పిఎఫ్ఎల్ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

# రూ14.67 కోట్ల తో 150 పడకల విశ్రాం సదన్ నిర్మాణం కు భూమి పూజ నిర్వహణ

## కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్ధి నా ధ్యేయం

## రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉన్న ఆసుపత్రిని మొదటి స్థానానికి తీసుకువెళ్లే దానికి కృషి చేస్తున్నాం

## పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ గుప్త

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్నామని విశ్రాం సదన్ భూమి పూజ సందర్భంగా పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి భరత్ గుప్తా పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకుల నివాసం నిమిత్తం 14.67 కోట్ల రూపాయలతో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి నిధుల ద్వారా నిర్మించతలపెట్టిన భవన భూమి పూజ కార్యక్రమం లో మంత్రి టి జి భరత్ గుప్త ,పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ వంశీ రామ మోహన్ బుర్రా , పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మరియు అధికారులు పాల్గొన్నారు.భూమి పూజ , శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మంత్రి భరత్ గుప్త మాట్లాడుతూ కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని , కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి మూడవ స్థానంలో ఉన్న ఆసుపత్రిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న సంకల్పం తో కృషి చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇపుడు అన్ని సౌకర్యాలతో విశ్రాం సదన్ నిర్మాణానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారిని ఒప్పించడం జరిగిందని తెలిపారు. అన్ని విధాల అనుమతులు ఉన్నందున భవన నిర్మాణం పది నెలలలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని భారత ప్రభుత్వ సంస్థ నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ వారిని మంత్రి కోరారు. ఈ ఆసుపత్రిలో నిష్టాతులైన వైద్యులు మరియు మంచి సౌకర్యాలు ఉండడం వలన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలే కాకుండా తెలంగాణ , కర్ణాటక రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో వైద్యం కొరకు వస్తారని వారికి ఈ భవనం చాలా ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వలన క్యాన్సర్ ఆసుపత్రి చక్కగా పనిచేయడం వలన ప్రస్తుతం ఉండవలసిన 160 రోగుల కంటే ఎక్కువ మంది వైద్యం పొందుతున్నారు అని తెలిపారు. కావున పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చి ఆసుపత్రికి కావలసిన సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతూ సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ భవనం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ భవన పరిసరాలు కూడా ఎల్లపుడు పరిశుభ్రంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని , ఇక్కడికి వచ్చి ఉండే వారిని కూడా బాధ్యతగా వ్యవహరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ వంశీ రామ మోహన్ బుర్రా మాట్లాడుతూ మా సంస్థ ఇప్పటివరకు దాదాపు 100 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ లో కార్పొరేట్ సోషియాల్ రెస్పాన్స్ బిలిటీ క్రింద వివిధ అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగిందని, కర్నూలులో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిటీ స్కాన్ కొరకు నిధులు కేటాయించామని ఇప్పుడు విశ్రాం సదన్ కొరకు రూ 14.67 కోట్ల నిధులు వెచ్చిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి దోహదపడుతున్నామని ఇంకా అవకాశం ఉంటే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నేను గతం లో జి.పుల్లారెడ్డి విద్యాసంస్థల పూర్వపు విద్యార్థిని అని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి మా సంస్థ ద్వారా నా వంతు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఈ భవన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సభను ఉద్దేశించి పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత మాట్లాడుతూ. ఈ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి రాష్ట్రంలోని ఏడు జిల్లాలు , తెలంగాణ మరియు కర్ణాటక ప్రజలకు ఉపయోగపడే చర్యలు తీసుకోవాలని , గతంలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా 6 కోట్ల 50 లక్షలు రూపాయలతో సిటీ స్కాన్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. భవన నిర్మాణం తర్వాత పారిశుద్ధ్యంలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 1956 లో కట్టిన ఈ ఆసుపత్రి అంచలంచలుగా ప్రజాసేవలో ముందుండి మంచి పేరు సాధించిందని , ప్రతి రోజు 20 శాతం తెలంగాణ రాష్ట్రం నుండి, కర్ణాటక నుండి కూడా ప్రజలు వైద్యం కొరకు వస్తారని వారు వైద్యం కు వచ్చినప్పుడు ఉండటానికి సౌకర్యాలు లేవని తెలిపారు. కావున ఈ భవన నిర్మాణానికి 60 సెంట్లు స్థలాన్ని కేటాయించడం జరిగిందని దాని వలన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారు హోటల్ లాంటి భవన నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రి మంచి సేవలు అందించడంలో రాష్ట్రంలో మూడవ స్థానంలో కి వచ్చింది అని ఈ స్థాయికి రావడానికి మంత్రి టీజీ భరత్ కృషి చాలా ఉన్నదని , రాష్ట్రంలో మొదటి స్థానానికి చేరుకోవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.సమావేశం అనంతరం మంత్రి చేతులు మీదుగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది కి సన్మానం చేశారు.స్నేహ శ్రీ వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో 6 లక్షల 35 వేల రూపాయల విలువ చేసే బ్యాటరీ తో నడిచే స్ట్రక్చర్ వాహనాన్ని క్యాన్సర్ ఆసుపత్రి రోగులకు అవసరమైన సేవల నిమిత్తం మంత్రి , ఎమ్మెల్యే , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారుల చేతుల మీదుగా ప్రారంభించి క్యాన్సర్ ఆసుపత్రి అధికారులకు అందించడం జరిగింది.ఈ భూమి పూజ కార్యక్రమానికి జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , పవర్ గ్రిడ్ కార్పొరేషన్ కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్ , చీఫ్ జిఎం సంజీవ్ కుమార్ సింగ్ , సిఎస్ఆర్ హెడ్ అఖిలేష్ పాఠక్ , జి పి పయశీ , ప్రవీణ్ కుమార్,అరుణ్ కుమార్,బి బి రత్, వెంకట్, టి ఎస్ సి రావు , సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , బైసాని పద్మజ , సాయి ప్రదీప్ , సోమిశెట్టి శ్రీకాంత్ , డిసిహెచ్ఎస్ జఫ్రూలా , ఏపీ ఎమ్మెఐడిసి ఎస్ఈ ఇంద్ర మొదలగువారు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ పర్యటన వల్ల జిల్లాకు ఒరిగింది ఏమీ లేదు.

**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శ**

**రాయలసీమ జిల్లాల్లో పరిశ్రమలు స్థాపిస్తునట్లు బ్రమలు కల్పిస్తున్న టిడిపి ప్రభుత్వం**

**వంద రోజుల్లో ఉక్కు పరిశ్రమ ప్రారంభిస్తామని దాని ఊసే ఎత్తని మంత్రి నారా లోకేష్..**

**బద్వేల్ మే 23నంది పత్రిక :** రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప జిల్లా కు విచ్చేసిన ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాక వల్ల ఏమో అద్భుతాలు జరుగుతాయి అని భావించిన కడప జిల్లా ప్రజానికం మరియు జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఊహించుకున్నప్పటికీ ఏమీ ఒరిగిందేమీ లేదని సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విమర్శించారు. శనివారం బద్వేల్ పట్టణంలో జెవి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....వెనుకబడిన రాయలసీమలో ఎన్నో పరిశ్రమలు ఉద్యానవన హబ్ లు తీసుకుని వస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న తీరు చూస్తుంటే ఆశాస్పదంగా ఉందని కేవలం నారా లోకేష్ భజన చేయడానికి పోటీలు పడ్డారు తప్ప మరొకటి కాదన్నారు కొండాపురం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్పరిశ్రమ ప్రారంభోత్సవం చూస్తుంటే కేవలం శిలాఫలకాలికే పరిమితమయ్యే అవకాశం ఉందని ఎందుకంటే ఇది పచ్చి అబద్ధమైన అంశమని సోలార్ పవర్ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములను సేకరిస్తున్నారని రైతుల వద్ద తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి పవర్ ప్రొడ్యూస్ చేసుకొని కోట్లాది రూపాయలకు అమ్ముకోవడం తప్ప మరొకటి కాదన్నారు నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూడు ప్రభుత్వాలలో తీసుకువచ్చిన కడప జిల్లా ఉక్కు పరిశ్రమ తెలుగుదేశం పార్టీ మహానాడు సభలో నిర్వహించి వంద రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పి జె ఎస్ డబ్ల్యూ కంపెనీకి అప్పగించినప్పటికీ రెండు సంవత్సరాల కాలంలో కనీసం కాంపౌండ్ వాల్ గోడ కూడా కట్టలేదన్నారు ఇప్పుడు వచ్చే పరిశ్రమల పరిస్థితి కూడా అదే విధంగా ఉంటుందేమో ప్రజలు చర్చించుకుంటున్నారని ఇప్పటికే పెండింగ్ ప్రాజెక్టులకు సరైన నిధులు కేటాయించడం లేదని ఈ జిల్లాలో ఉన్న ప్రజా ప్రతినిధులు వారి నియోజకవర్గాలలో ఎవరినైనా పోస్టింగ్ వేయించుకోవాలంటే రాష్ట్ర కేంద్రం నుంచి మానిటరింగ్ చేస్తూ ఉత్తర్వులు ఇస్తున్నారని ఎమ్మెల్యేలు కేవలం అలంకారప్రాయంగా మారినారని జిల్లాలో ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో వేల ఎకరాల ప్రభుత్వ భూములు సేకరించి రెండు దశాబ్దాలు అవుతున్నప్పటికీ పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడంలో విఫలం చెందారని అటు రైతులకు గాని ఎటు నిరుద్యోగులకు గాని ఏ మాత్రం కూడా ఉపయోగపడకుండా రెండిటికి చెడిన రేవడిగా తయారైందన్నారు రాయలసీమకు ఏమో చేస్తున్నట్లు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ భ్రమలు కల్పిస్తున్నారు తప్ప రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం అమరావతి పోలవరం మాత్రమే నా అని ప్రశ్నించారు ఇప్పటికైనా టిడిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను పచ్చి అబద్దాలను ప్రజలు గమనించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు నాయకులు ఓబులపతి రామసుబ్బారెడ్డి నరసయ్య భాష నవీన్ సుధాకర్ రవి భారతి భాను పండు మల్లికార్జున పాల్గొన్నారు




# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 23 :** బండి ఆత్మకూరు లోని స్థానిక ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. విజిలెన్స్ ఎస్ఐ వెంకట ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, మంగళవారం దుకాణాలలోని స్టాక్ రిజిస్టరు బిల్ బుక్ లను రసీదులను దుకాణంలోని నిలువలను పరిశీలించారు. యూరియా నిల్వలను రోజువారి అమ్మకాలను వారు పరిశీలించారు. దుకాణాలలో సరియైన ధృవపత్రాలు సమర్పించినందున రెండు లక్షల విలువగల 63 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ యూరియా వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ రూపొందించిన బోర్డు యందు కనపరచాలని స్టాక్ మరియు ధరల పట్టికను రోజు అప్డేట్ చేయాలని ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించరాదని ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులను మాత్రమే విక్రయించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ డైక్లో రైడ్ గడ్డి మందును 60 రోజులపాటు అమ్మకాలు నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, దుకాణదారులు గడ్డి మందులు అమ్మకాలు చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ పోలీసులు ఇబ్రహీం,ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పీసీ& పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, మే 23:**జిల్లాలో పిసి & పి ఎన్ డి టి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ లో యూసి పిసి& పి ఎన్ డి టి కి సంబంధించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం అని నిబంధనలు ఉల్లంఘించే కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. తదనంతరం జిల్లా స్థాయి సలహా కమిటీ 17 కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లకు, 20 స్కానింగ్ కేంద్రాల రెన్యువల్ కు ఆమోదం తెలిపిందన్నారు. అలాగే కమిటీ 7 స్కానింగ్ కేంద్రాల రద్దు కు, 6 దరఖాస్తులను తిరస్కరించేందుకు ఆమోదం తెలిపినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి లక్ష్మి రాజ్యం, డిఎంహెచ్ఓ డా.కామేశ్వర ప్రసాద్, ఎన్జీవో ప్రతినిధి డా.బాలమద్దయ్య, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత, డెమో ప్రకాష్, డిప్యూటీ డెమో షఫీ ఉన్నిష పాల్గొన్నారు.

# తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

### ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఆంధ్రప్రదేశ్తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా అరికట్టే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. తుంగభద్ర నదిలో ఆంధ్రప్రదేశ్తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. నదిలో స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల తెలంగాణ వైపు నుంచి కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చి అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని కొంతలపాడు, దుద్యాల, ఎదురూరు, సుంకేసుల గ్రామాల పరిధిలోని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని సంయుక్త సర్వే నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తుంగభద్ర నదిలో ఇరు రాష్ట్రాల పరిధులను స్పష్టంగా గుర్తించే విధంగా హద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొంతలపాడు, దూద్యాల, ఎదురూరు, సుంకేసుల గ్రామాల పరిధిలోని నదీ ప్రాంతాల్లో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా లేదా తవ్వకాలలో పాల్గొనే వాహనాలు పట్టుబడితే కోర్టు ఆదేశాలు లేకుండా విడుదల చేయవద్దని కలెక్టర్ పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, నదిలో అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్, గనుల శాఖ అధికారి శివ పార్వతి, కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ఆదోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో అత్యధికంగా ప్రసవాలు

### కంటి కాన్పుల్లో ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రి రికార్డు
### కోడుమూరు సిహెచ్ సి లో అరుదైన సాధారణ కాన్పు
### ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు వైద్య సిబ్బందికి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ప్రత్యేక ప్రశంసా పత్రాలు
### అభినందనలు తెల్పిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**2026 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ప్రసవాలు, అత్యధికంగా నవజాత శిశువులకు చికిత్స అందించి ఆదోని మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి అగ్రస్థానంలో ఉన్న సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య సిబ్బంది, ఎస్.ఎన్.సి.యు సిబ్బందికి రాష్ట్ర సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పంపించారు. అలాగే 2025వ సంవత్సరంలో అత్యధికంగా 411 కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసి, రికార్డు సృష్టించినందుకు ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్. చిరంజీవి కి రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాన్ని అందచేశారు. కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ లో 4 కేజీల బరువు గల శిశువుకు ఎటువంటి శస్త్రచికిత్స లేకుండా అత్యంత నైపుణ్యంతో సాధారణ కాన్పు (నార్మల్ డెలివరీ) చేసినందుకు ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, వారి వైద్య సిబ్బందికి కూడా ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించిన ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు ఆసుపత్రుల వైద్యులకు, నర్సింగ్ మరియు పారామెడికల్ సిబ్బందికి కలెక్టర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు.



# స్థానిక సంస్థల వారీగా బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు వివరాల పరిశీలన






### డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, (రిటైర్డ్)

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు అవసరమైన అంచనా వేయడం కోసం డెడికేటెడ్ కమిషన్ కృషి చేస్తోందని ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు.శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ ల అంశం పై కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల నుండి డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడం కోసం జిల్లాల పర్యటన చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న జనాభా గణాంకాలు, గత ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం, ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నామని ఛైర్మన్ తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు నిర్ణయించే ప్రక్రియలో ఖచ్చితమైన జనాభా అంచనా అత్యంత కీలకమని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ పేర్కొన్నారు. బీసీల జనాభా అంచనాకు కమిషన్ రెండు ప్రధాన అంశాలను పరిశీలిస్తోందన్నారు. ఒకటి బీసీల సామాజిక వెనుకబాటు, రెండవది వారి జనాభా శాతం అని ఛైర్మన్ వివరించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు వంటి ప్రతి ఎన్నికల యూనిట్లో ఎంత శాతం స్థానాలు బీసీలకు రిజర్వ్ చేయాలనే విషయంపై కమిషన్ సిఫారసులు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రస్తుతం జరుగుతున్న సర్వేల నాణ్యత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమన్నారు. ఇంతకుముందు నిర్వహించిన కుల గణనతో పాటు ప్రస్తుతం జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. సర్వే పూర్తి శాతంపై కాకుండా, అందులోని డేటా ఖచ్చితత్వం మరియు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే 99 శాతం సర్వే పూర్తయింది అనేది మాత్రమే ముఖ్యం కాదని, 99 శాతం ఖచ్చితత్వం కూడా ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే ఆ డేటాను కమిషన్ విశ్వసనీయంగా ఉపయోగించుకోగలదని ఛైర్మన్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమయానికి నిర్వహించడం రాష్ట్రానికి అత్యంత కీలకం అన్నారు. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ల విడుదలకు ఎన్నికలు తప్పనిసరి అన్నారు. బీసీ జనాభా, రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ సమగ్ర పరిశీలన చేస్తోందన్నారు.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బీసీల జనాభా, రిజర్వేషన్ శాతాలపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రక్రియ ముందుకు వెళ్లగలదన్నారు. ప్రతి యూనిట్కు సంబంధించిన బీసీ జనాభా శాతం, రిజర్వేషన్ పరిమితులపై కమిషన్ సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే ద్వారా వచ్చిన డేటాను కమిషన్ గణాంకపరంగా విశ్లేషించాల్సి ఉంటుందని, దాని ఖచ్చితత్వం, స్థిరత్వం, విశ్వసనీయతను క్రాస్ చెక్ చేయాల్సి ఉంటుందని ఛైర్మన్ పేర్కొన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అమలులో ఉన్న రిజర్వేషన్ శాతాలు, కులాల వారీ వివరాలను కూడా పరిశీలిస్తున్నామని ఛైర్మన్ తెలిపారు. జిల్లాల నుంచి అందిన వివరాలు పద్ధతిగా, సమగ్రంగా అందుతున్నాయని, జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేస్తోందని ఛైర్మన్ అభినందించారు. ప్రజల అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలిస్తున్నామని కమిషన్ ప్రతినిధి తెలిపారు. జనాభా వివరాలు, ఓటర్ల సంఖ్య, బీసీ ఓటర్ల నిష్పత్తి వంటి అంశాలను పరిశీలిస్తూ సంబంధిత వివరాలను క్రాస్ చెక్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఛైర్మన్ పేర్కొన్నారు. కుల సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేస్తున్న సమస్యలను ఓపికగా విని, వాటిలో కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను నమోదు చేసి పరిశీలిస్తున్నామని తెలిపారు. కమిషన్ పరిధిలోకి నేరుగా రాని అంశాలు వచ్చినప్పటికీ, ప్రజల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే దిశగా వాటిని కూడా రికార్డులో పొందుపరుస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు, డిమాండ్లను స్వయంగా విన్నప్పుడే వాస్తవ పరిస్థితులు పూర్తిగా అర్థమవుతాయని పేర్కొంటూ, అందరితో సంప్రదింపులు జరుపుతూ పారదర్శక విధానంలో కమిషన్ పని కొనసాగుతోందన్నారు.బీసీలకు సంబంధించిన సమగ్ర, ఖచ్చితమైన డేటాను అందించాలని ఛైర్మన్ అధికారులకు సూచించారు. వివిధ ప్రభుత్వ పథకాలలో బీసీల కవరేజీపై సమగ్ర సమాచారం అవసరమని ఛైర్మన్ పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారు, వారి విద్యా స్థాయి, సామాజికఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాలపై గుణాత్మక నివేదిక (క్వాలిటేటివ్ రిపోర్ట్) కూడా ఉపయోగకరంగా ఉంటుందని ఛైర్మన్ అభిప్రాయపడ్డారు.జిల్లాలో విద్యాపరమైన సమస్యలు, విద్యార్థుల డ్రాపౌట్స్ (బడి మానివేత) వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయాలకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను సమర్పించాలన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ 1987 ఐఏఎస్ బ్యాచ్కు చెందిన రాజీవ్ రంజన్ మిశ్రా గారు ఆంధ్రప్రదేశ్తెలంగాణ క్యాడర్లో వివిధ కీలక శాఖల్లో విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (పీూ&ఖణ), హౌసింగ్, ఇరిగేషన్ వంటి ప్రధాన విభాగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించడంతో పాటు, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో కూడా ఆయన విశేష పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం ఏపీ డెడికేటెడ్ కమిటీ చైర్పర్సన్గా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా మరియు వెనుకబాటుతనపు పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహిస్తున్నారని తెలిపారు.. కర్నూలు జిల్లా పరిపాలనా నిర్మాణం, జనాభా గణాంకాలు, బీసీ వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలపై కమిటీకి సమగ్ర వివరాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు పాణ్యం నియోజకవర్గం సంబంధించిన రెండు మండలాలు ఉన్నాయని, జిల్లాలో 27 మండలాలు, 484 గ్రామపంచాయతీలు, 472 రెవెన్యూ గ్రామాలు, 672 స్వర్ణ గ్రామాలు/వార్డులు ఉన్నాయన్నారు. అదే విధంగా ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతీ కలిపి మొత్తం నాలుగు అర్బన్ లోకల్ బాడీలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతం 59.89 కాగా, బీసీల అక్షరాస్యత 64.98 శాతంగా నమోదైందన్నారు. అర్బన్ జనాభా 32 శాతం,

గ్రామీణ జనాభా 67 శాతం, జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటరుకు 296 మంది, లింగ నిష్పత్తి 990గా ఉందని తెలిపారు. జిల్లాలో బీసీ వర్గాల జనాభా సుమారు 50 నుండి 60 శాతం వరకు ఉందని వివరించారు. ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఒక మేయర్, నలుగురు చైర్పర్సన్లు, 13 జడ్పీటీసీలు, 256 ఎంపీటీసీలు, 14 ఎంపీపీలు, 78 వార్డు సభ్యులు/కౌన్సిలర్లు, 286 మంది సర్పంచులు కలిపి మొత్తం 657 మంది బీసీ ప్రజాప్రతినిధులు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ముఖ్యంగా వాల్మీకి బోయ, ముస్లిం షేక్, కురుబ, యాదవ, దూదేకుల, గౌడ, రజక, వడ్డే తదితర బీసీ వర్గాలు అధికంగా నివసిస్తున్నాయని కలెక్టర్ వివరించారు.అనంతరం కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజల నుండి డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ విన్నతులను స్వీకరించారు.సమావేశంలో డెడికెటెడ్ కమిషన్ సెక్రెటరీ రాజు, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, సిపిఓ భారతి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, డిపిఓ భాస్కర్, సర్వ శిక్ష అభియాన్ పీవో లోక్ రాజ్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, డి సి ఎం ఎస్ ఛైర్మన్ నాగేశ్వర యాదవ్,

రజక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సావిత్రి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ఉప్పర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాద్, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలి






### కలెక్టరేట్ కాంప్లెక్స్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో పరిశుభ్రత, పార్కింగ్ నిర్వహణ, గ్రీనరీ అభివృద్ధి, బ్యూటిఫికేషన్ , ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, భవనాల నిర్వహణ తదితర అంశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ ప్రభుత్వ పరిపాలనకు ప్రతిబింబంగా ఉండే ప్రధాన కేంద్రం కాబట్టి, కార్యాలయ ప్రాంగణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో సుందరీకరణ చర్యలు చేపట్టి, అన్ని విభాగాల్లో యూనిఫామ్ విధానంలో గ్రీనరీ పెంపొందించాలని సూచించారు. మొక్కల పెంపకం, పచ్చదనం సంరక్షణ, పూల మొక్కల ఏర్పాటు వంటి.చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం పరిశుభ్రత చర్యలు కొనసాగించాలని ఆదేశించారు. కలెక్టరేట్ కాంప్లెక్స్లో వాహనాల పార్కింగ్ను క్రమబద్ధీకరించి, అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పార్కింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అనధికార పార్కింగ్ను నియంత్రిస్తూ రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని చెప్పారు. అదేవిధంగా కలెక్టరేట్కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో బెంచీలు సంఖ్య పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించాలని తెలిపారు. భవనాల వద్ద ఉన్న చిన్నచిన్న మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, పాడైన ప్రాంతాలను సరిచేసి కార్యాలయ వాతావరణాన్ని మెరుగుపరచాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి శాఖ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పచ్చదనాన్ని మరింత పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగస్తులు పనిచేయడానికి కూడా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై మంచి అభిప్రాయం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట

నారాయణమ్మ, ఆర్ అండ్ బి సూపర్డెంట్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

## ట్విష శర్మ మృతి కేసు... సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు

మాజీ మోడల్, నటి ట్విష శర్మ (33) అనుమానాస్పద మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో సంస్థాగత పక్షపాతం, విధానపరమైన లోపాలు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ మేరకు శనివారం కేసు నమోదు చేసిన సర్వోన్నత న్యాయస్థానం, మే 25న విచారణ జరపనున్నట్లు ప్రకటించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్లు జాయ్ మాల్యా బాగ్చీ, విపుల్ ఎం పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించనుంది. “అత్తింటిలో యువతి అనుమానాస్పద మృతి కేసులో సంస్థాగత పక్షపాతం, దర్యాప్తు లోపాలపై“ అనే పేరుతో ఈ కేసును నమోదు చేశారు.

మధ్యప్రదేశ్లోని భోపాల్లో గల కటారా హిల్స్ ప్రాంతంలోని అత్తింటిలో మే 12న ట్విష శర్మ ఉరివేసుకుని కనిపించిన విషయం తెలిసిందే. వివాహమైన ఐదు నెలలకే ఆమె మృతి చెందడంతో, వరకట్న వేధింపుల వల్లే ఆమె ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# శ్రీ రామకృష్ణ పీజీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**నంద్యాల సిటీ బ్యూరో మే 23 ( నంది పత్రిక )** శ్రీ రామకృష్ణ పీజీ స్వయంప్రతిపత్తి కళాశాల ప్రాంగణంలో 2008-2011 విద్యాసంవత్సరానికి చెందిన ఎమ్‌సీ ఏ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుక అత్యంత వైభవంగా, ఉద్వేగభరిత వాతావరణంలో నిర్వహించబడింది. దాదాపు 15 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన నాటి సహచర విద్యార్థులు, స్నేహితులు ఒకే వేదికపైకి చేరుకోవడంతో కళాశాల ప్రాంగణం పాత జ్ఞాపకాల మధురిమలతో పులకించిపోయింది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఒక విద్యాసంస్థ సాధించిన విజయాలకు, సమాజంలో దానికి ఉన్న ప్రతిష్టకు అక్కడ చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులే నిదర్శనం. నేడు మన శ్రీ రామకృష్ణ కళాశాల విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో ఐటీ రంగంలో రాణిస్తుండటం సంస్థకు ఎనలేని గర్వకారణం" అని కొనియాడారు. సాంకేతిక రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను ప్రస్తుత తరం విద్యార్థులకు చేరవేసేలా, పూర్వ విద్యార్థులు తమ వంతు మార్గదర్శకత్వం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. కాలం ఎంత వేగంగా మారిపోయింది! నాటి తరగతి గది జ్ఞాపకాలు నా కళ్లముందే కదలాడుతున్నాయి. ఈరోజు మీరంతా ఐటీ రంగంలో, విదేశాల్లో, మరెన్నో ఉన్నత స్థానాల్లో స్థిరపడి, మా శ్రీ రామకృష్ణ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేస్తున్నారు. ఒక గురువుగా ఇంతకంటే నాకు కావాల్సింది ఏముంది? మీరు జీవితంలో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఎక్కడున్నా మన కళాశాల విలువలను కాపాడుకోవాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను. గాడ్ బ్లెస్ యూ ఆల్!" తెలిపారు. ఈ ఆత్మీయ కలయికలో నాటి విద్యార్థుల ప్రియతమ అధ్యాపకులు శ్రీ ఎస్. వెంకట్రావు గారు, శ్రీ వాసుదేవన్ గారు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. వెంకట్రావు గారు ప్రసంగిస్తూ... వేదికపై ఉన్న గౌరవనీయులు చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి గారికి, నా తోటి అధ్యాపక మిత్రులు వాసుదేవన్ గారికి, మరియు దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఒకే చోట చేరిన నా ప్రియమైన 2008-2011 ఎమ్‌సీఏ బ్యాచ్ విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈరోజు మిమ్మల్ని అందరినీ ఇలా ఒకే వేదికపై చూస్తుంటే నా గుండె గర్వంతో నిండిపోతోంది. నాకు ఇప్పటికీ గుర్తుంది... 2008లో మీరు కళాశాలలో అడుగుపెట్టినప్పుడు చాలా మంది అమాయకంగా, భవిష్యత్తుపై ఎన్నో ఆందోళనలతో ఉండేవారు. కానీ ఆ మూడేళ్లలో మీరు చూపించిన క్రమశిక్షణ, ల్యాబ్స్‌లో మీరు చేసిన కష్టం, ప్రాజెక్ట్‌ల కోసం పడ్డ తపన నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. 2008-2011 ఎమ్‌సీఏ బ్యాచ్ విద్యార్థుల క్రమశిక్షణ, సృజనాత్మకత, మరియు చదువుపై వారికున్న జిజ్ఞాసను గుర్తుచేసుకున్నారు.

**శ్రీ వాసుదేవన్ గారు మాట్లాడుతూ** "అందరికీ నమస్కారం. చైర్మన్ గారికి మరియు ఇక్కడికి వచ్చిన నా పాత విద్యార్థులందరికీ స్వాగతం. ఈరోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు. 2008-2011 ఎమ్‌సీఏ బ్యాచ్ అనగానే నా మైండ్‌లోకి వచ్చే మొదటి మాట 'ఎనర్జీ మరియు టాలెంట్'. క్లాస్ రూమ్‌లో సబ్జెక్ట్ డౌట్స్ అడగడంలో కానీ, టెక్ ఫెస్ట్‌లలో యాక్టివ్‌గా పాల్గొనడంలో కానీ మీ బ్యాచ్ ఎప్పుడూ ముందే ఉండేది. ఈరోజు 15 ఏళ్ల తర్వాత మీరంతా మళ్లీ పాత స్నేహితులను కలుసుకుని, పాత రోజుల్లోకి వెళ్లడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మీరు కార్పొరేట్ ప్రపంచంలో ఎంత బిజీగా ఉన్నా, మీ బిజీ లైఫ్ నుండి సమయం కేటాయించి, చదువుకున్న కళాశాలను, మమ్మల్ని గుర్తుపెట్టుకుని ఇక్కడికి రావడం మీ సంస్కారానికి నిదర్శనం. టెక్నాలజీ రోజురోజుకూ మారిపోతోంది (ూ× లాంటి కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి), మీరు ఐటీ రంగంలో ఉన్న అనుభవంతో మన కళాశాలలోని ప్రస్తుత విద్యార్థులకు కూడా కొంచెం గైడెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. మీ అందరి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అని తెలిపారు. అనంతరం నాటి బ్యాచ్ ప్రతినిధులుగా పూర్వ విద్యార్థులు ప్రత్యూష, సురేష్, మరియు సురేంద్ర వేదికపైకి వచ్చి తమ ఐటీ ప్రయాణాన్ని, కళాశాల రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.

ప్రత్యూష మాట్లాడుతూ... "గౌరవనీయులైన చైర్మన్ సార్‌కి, మా గురువులు వెంకట్రావు సార్‌కి, వాసుదేవన్ సార్‌కు మరియు నా ప్రియమైన క్లాస్‌మేట్స్ అందరికీ నమస్కారం. నిజంగా ఈరోజు వేదికపై నిలబడి మాట్లాడుతుంటే నా కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి ఈనాడు మేము కార్పొరేట్ స్థాయిలో ధైర్యంగా అడుగులు వేయగలిగామంటే, దానికి పునాది శ్రీ రామకృష్ణ కళాశాల నేర్పిన క్రమశిక్షణే" అని కృతజ్ఞతలు తెలిపారు.

**సురేష్ గారు మాట్లాడుతూ** "అందరికీ నమస్కారం. 15 ఏళ్ల తర్వాత నా పాత బెంచ్ మేట్స్‌ని, ఫ్రెండ్స్‌ని చూడటం మాటల్లో చెప్పలేని అనుభూతిని ఇస్తోంది. చైర్మన్ సార్, వెంకట్రావు సార్, వాసుదేవన్ సార్‌లను చూడగానే నాకు మళ్లీ కాలేజీ రోజుల్లోకి వెళ్లినట్లు అనిపించింది. కాలేజీ రోజుల్లో మేము చేసిన అల్లరి, ల్యాబ్ రికార్డులు రాయడం కోసం పడ్డ కష్టం, ఎగ్జామ్స్ ముందు వెంకట్రావు సార్ చుట్టూ తిరగడం... అన్నీ గుర్తొస్తున్నాయి. వాసుదేవన్ సార్ క్లాస్‌లో చెప్పిన కొన్ని లాజిక్స్ ఇప్పటికీ మా ప్రాజెక్ట్‌లలో ఉపయోగపడుతున్నాయి. ఈరోజు మన కాలేజీ గేట్ లోపల అడుగుపెట్టగానే పాత జ్ఞాపకాలన్నీ ఒక్కసారిగా గుర్తొచ్చి చాలా ఎమోషనల్ అయ్యాను. మాకు ఇంత మంచి కెరీర్ ఇచ్చిన ఈ కళాశాల రుణం మేము ఎప్పటికీ తీర్చుకోలేము. థాంక్యూ సార్!" అని తెలిపారు. సురేంద్ర మాట్లాడుతూ... తరగతి గదుల్లో గురువులు చెప్పిన పాఠాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం పడ్డ తపన, స్నేహితుల కలయికలను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం వల్లే నేడు తాము ఈ గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నామని సగర్వంగా ప్రకటించారు. నంద్యాల లాంటి ప్రాంతం నుండి వచ్చి, ఈరోజు మేము గ్లోబల్ కంపెనీలలో లీడ్ పొజిషన్స్‌లో ఉన్నామంటే దానికి కారణం ఇక్కడి ఫ్యాకల్టీ ఇచ్చిన సపోర్ట్. వెంకట్రావు సార్ క్లాస్‌లో చూపించిన గైడెన్స్, వాసుదేవన్ సార్ ఇచ్చిన మోటివేషన్ మమ్మల్ని ఎప్పుడూ నడిపిస్తూనే ఉన్నాయి. ఈ అలుమ్నై మీట్ ఏర్పాటు చేసి మమ్మల్ని మళ్లీ మా హోమ్ టౌన్‌కి, మా కాలేజీకి పిలిపించినందుకు మేనేజ్‌మెంట్‌కి థాంక్స్. మన ఫ్రెండ్స్ అందరినీ ఇలాగే ఎప్పటికీ టచ్‌లో ఉండాలని కోరుకుంటున్నాను. థాంక్యూ వన్ అండ్ ఆల్." కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి తమకు విద్యాబుద్ధులు నేర్పిన చైర్మన్ గారిని, అధ్యాపకులు శ్రీ ఎస్. వెంకట్రావు గారిని, శ్రీ వాసుదేవన్ గారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, ఆత్మీయ జ్ఞాపికలను బహుకరించి పాదాభివందనం చేశారు. పాత మిత్రులందరూ ఒకరినొకరు కౌగిలించుకుని, ఫోటోలు దిగుతూ, పాత క్లాస్ రూమ్‌లను సందర్శించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మరియు 2008-2011 బ్యాచ్‌కు చెందిన భారీ సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# జలధార కార్యక్రమాన్ని జిల్లాలో చక్కటి ప్రణాళికతో అమాలు చేస్తున్నాం..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడపబ్యూరో చీఫ్ , మే 23 నంది పత్రిక** : నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల భాగస్వాములతో జలాధార కార్యక్రమాల ప్రణాళికలతో మరింత ప్రాధాన్యతతో పటిష్టంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం సాయంత్రం రాష్ట్ర సీఏడీఏ ప్రత్యేక కమిషనర్ ఆదేశాల మేరకు.. జలధారజలహారతి కార్యక్రమంపై రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషన్ కుమార్ అన్ని జిల్లాల కాలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, రాజంపేట సబ్ కలెక్టర్ & కేఎంసి కమీషనర్ హెచ్.ఎస్. భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైఎస్సార్ కడప జిల్లాలో "సాగు నీటి సంఘాల బాధ్యత"తో.. "జలధార- జల హారతి" కార్యక్రమం కింద మండలాల వారీగా చెరువుల అభివృద్ధి, ప్రణాళికల రూపకల్పన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో మొత్తం 670 మైనర్ ఇరిగేషన్ (ఎంఐ) చెరువులు ఉండగా, ఆయా గ్రామాలు జలధార నిర్వహణ ప్రణాళిక పరిధిలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ మేరకు అన్ని మండలాల్లో జలధార పనులు 60% మేరకు గ్రౌండింగ్ చేపట్టి శరవేగంగా జరుగుతున్నాయన్నాయని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యుఎస్ డిడి మురళిధర్, ఆర్డబ్ల్యూఎస్, డ్వామా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కర్నూలు నగర నిర్మాణంలో ప్రజల సహకారం అవసరం

### 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంలో కలెక్టర్ డా.ఏ.సిరి

### నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ అమలు

### తడిపొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు పిలుపు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అవసరం అని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం నగరంలోని వినాయక ఘాట్ వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి కే.సీ. కెనాల్‌లో అలాగే ఒడ్డున స్వచ్ఛత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛతను ప్రజల సహకారంతోనే మెరుగుపర్చవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా బాధ్యతగా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో సోర్స్ సెగ్రిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్లాస్టిక్, ఈ-వేస్ట్, సి & డి వ్యర్థాలు వంటి చెత్తను ప్రత్యేకంగా సేకరించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. కే.సీ. కెనాల్ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలు స్వచ్ఛతను బాధ్యతగా తీసుకొని కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో రోడ్లు, జంక్షన్లు, రెడ్ మరియు యెల్లో స్పాట్ల శుభ్రత పనులు చేపడతామని, రెండో వారంలో కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వ్యవస్థల మెరుగుదలతో పాటు ఇంటింటికీ చెత్త సేకరణను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. కార్యక్రమంలో డిఎన్‌డివో భూపతిరాజు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ఖచ్చితత్వానికి ఎస్ఐఆర్ కీలకం

### కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

### ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో సమావేశం

### కర్నూలు నియోజకవర్గంలో 58.04 శాతం ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తి

### జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం

### ఫారమ్-6, 7, 8లను సమర్థవంతంగా వినియోగించాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత కోసం భారత ఎన్నికల సంఘం చేపడుతున్న "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" కార్యక్రమానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. శనివారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2002 జనవరి 1 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకొని ప్రస్తుత ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నట్లు పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 22-05-2026 నాటికి మొత్తం 2,74,607 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,59,375 మంది ఓటర్లకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తైందని, ఇది 58.04 శాతమని పేర్కొన్నారు. ఇంకా 1,15,232 మంది ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. జూన్ 15, 2026 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని, బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలు నమోదు చేయాలని, పేరు లేనిపక్షంలో కుటుంబ సభ్యుల వివరాలు పొందుపరచాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారంతో పాటు ఓటరు పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఈపిక్ నంబర్ ఉన్నట్లయితే, కొత్త కలర్ ఫోటో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారి సంతకం చేసిన ఒక ఫారాన్ని రసీదుగా ఓటరుకు అందజేస్తారని చెప్పారు. డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీల గుర్తింపు, తొలగింపు, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణలు మరియు తొలగింపుల కోసం ఫారమ్-6, ఫారమ్-7, ఫారమ్-8లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల సంఘం తరపున బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్, డీఎస్ఈలు ఫారమ్-6, 7, 8 ప్రక్రియ నిర్వహిస్తున్నందున రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో సమన్వయం పెంచి ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. జూలై 21, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, అనంతరం జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించబడతాయని తెలిపారు. ఉద్యోగం, ఉపాధి, విద్య కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు తమ కుటుంబ సభ్యుల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.జి.వి. కృష్ణ, అదనపు కమిషనర్, తహశీల్దార్ డి. రవికుమార్, ఎస్ఈ రమణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించండి.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

**తిరుపతి బ్యూరో చీఫ్ మే 23నంది పత్రిక** నాణ్యత మరియు పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.), నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ పిలుపు మేరకు శనివారం సాయంత్రం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=- ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, నాణ్యమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (సర్ ) కార్యక్రమం నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ మేరకు క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు.

సన్నాహాలు, శిక్షణ మరియు ముద్రణ
05.06.2026 శీ 14.06.2026
దీూాల ద్వారా ఇంటింటి పర్యటనలు
15.06.2026 శీ 14.07.2026
పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ
14.07.2026
ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
21.07.2026
దావాలు మరియు అభ్యంతరాల కాలం
21.07.2026 శీ 20.08.2026
నోటీసు దశ / పరిష్కారానికి సంబంధించిన దావాలు & అభ్యంతరాలు
21.07.2026 శీ 18.09.2026
తుది ఓటర్ల జాబితా ప్రచురణ
22.09.2026 ఉంటుందని తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల విభజన ప్రతిపాధనపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల జాబితాలు రెండు రోజుల్లో సమర్పించాలని కోరారు. జూన్ 10 నుండి 13 వరకు జరిగే బి.ఎల్.ఏ ల ఒరియంటేషన్ కార్యక్రమం కు తప్పక హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ ఫలితాలు విడుదల...





**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విజయవాడ 2021-22 బ్యాచ్ ఎంబిబిఎస్ ఫైనల్ పరీక్షా ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఇందులో కర్నూల్ మెడికల్ కాలేజీలో ఇద్దరు డిస్టెన్షన్ సాధించగా, 135 ఫస్ట్ క్లాస్,78 మంది సెకండ్ క్లాస్ సాధించడం జరిగింది. మొత్తం 246 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది. ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో అత్యధికంగా 135 మంది ఫస్ట్ క్లాస్ సాధించడం 2 డిస్టెన్స్ సాధించడం సంతోషకరమని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అడిషనల్ డిఎమ్ఇ డాక్టర్ కె చిట్టి నరసమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంధన పొదుపుకు జిల్లా అధికారుల సమిష్టి ప్రయాణం

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో బస్సుల వినియోగంతో వినూత్న సందేశం**

**ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరో చీఫ్ మే 23 నంది పత్రిక** ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులే ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ మరియు మండల స్థాయి అధికారులు తమ తమ వ్యక్తిగత వాహనాలలో కాకుండా, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమం కింద ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు లేదా పర్యటనల సందర్భాల్లో పలువురు అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వెనుకబడిన ఓ బి సి కులాలను మోసగించేందుకే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్.

**దాసరి రామశేషయ్య. జిల్లా కన్వీనర్ బహుజన ముక్తి పార్టీ.**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో ....** బహుజన ముక్తి పార్టీ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ కులాల రిజర్వేషన గురించి అయా కులాల కులసంఘాల అభిప్రాయాలను తెలుకునేందుకు మరియు వారి ఆర్ధికభివృద్ధికి ఏమికోరుకుంటున్నారోతెలుసుకునేందుకు రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నేడు కర్నూలు జిల్లా కేంద్రానికి రావటం జరిగింది. బహుజన ముక్తి పార్టీ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ దాసరి రామశేషయ్య, ఎన్ కె జయన్న కమిషన్ నుకలిసితమఅభిప్రాయాలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందించారు. ముఖ్యంగా ఓబీసీ ల స్థితిగతులను తెలుసుకోవాలన్న రిజర్వేషన్ కల్పించాలన్నా ప్రస్తుతం భారత ప్రభుత్వం చేపట్టిన జాతీయ జనగననలో ఓబీసీ ల కులగనన జరగాలని. ప్రభుత్వం ఓబీసీ కులాలను మోసగించేందుకే వారి కుల గణనకు అవకాశం లేకుండా ప్రొఫార్మా రూపొందించారు. ఓబీసీ కులాల గణనతోనే వారి అభివృద్ధి ముడిపడిఉంది. ఇప్పటికే దేశాజనాభాలో 60%జనాభా ఉన్నట్లు అన్నదికార లెక్కలు ఉన్నపటికీ. వారికీ రావలసిన వారి అభివృద్ధికి కావలసిన నిధులు రిజర్వేషన్ కల్పించటం లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం ఓబీసీ లను మోసగించేందుకే రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఏర్పాటు చేసింది. తెలుగు దేశం ప్రభువానికి ఓబీసీ ల పట్ల వారి సమస్యలపట్ల రిజర్వేషన్ పట్ల చిత్త శుద్ధి ఉంటే స్టానికి సంస్థల ఎన్నికల్లో 52%రిజర్వేషన్ మరియు జాతీయ జనగననలో ఓబీసీ కులగనన చేపట్టాలని బహుజన ముక్తి పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. కమిషన్ కలిసినవారిలో బీసీ సంఘ నాయకులు శేషఫణి బుడుగాజంగళ నాయకుడు రామాంజనేయులు పి. రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన



**రుద్రవరం ప్రతినిధి మే 23 (నంది పత్రిక):** రుద్రవరం మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించినట్లు ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల లోపు ఆయా కాలనీలలో పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలన్నారు. పనులు చేసే సమయంలో పారిశుద్ధ్య కార్మికులు మాస్క్ , డ్రెస్ కోడ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. గ్రామంలోని కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్లాస్టిక్ వాడకం గురించి వివరించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని పడవేయకుండా డస్ట్ పిన్ను లలో వేసే విధంగా గ్రామ ప్రజలకు వివరించాలన్నారు. సేకరించిన చెత్తాచెదారాన్ని వెంటనే డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. కార్మికులు పనుల పట్ల నిర్లక్ష్యము వహించరాదన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేదు



**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో వచ్చిన ప్రతి పిటిషన్‌పై వేగవంతమైన చర్యలు**

**బాధ్యతారాహిత్యానికి కఠిన చర్యలు తప్పవు**

**ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 23నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిగణియా మాట్లాడుతూ, "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై అధికారులు వేగవంతంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెండో వారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. గత వారం స్వీకరించిన 586 పిటిషన్లను అదే రోజు స్కాన్ చేసి సంబంధిత అధికారులకు పంపించి, వాటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామని తెలిపారు. దాదాపు అన్ని పిటిషన్లపై ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటిని ఈ వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం కూడా 500కు పైగా వినతులు స్వీకరించామని, వాటిలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రహదారులు, కల్వర్టులు, బ్రిడ్జిలు, హౌసింగ్ బిల్లులు, సదరం సర్టిఫికెట్లు, రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన మెమో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంట్ స్థలాన్ని లేఅవుట్లలో స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న అర్హులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పట్టాలు అందజేయాలని తహసిల్దార్లకు సూచించారు. కొత్తగా వచ్చే ప్రతి దరఖాస్తును సచివాలయాల ద్వారా స్వీకరించి అర్హతను నిర్ధారించిన తర్వాత మాత్రమే పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలని, "సచివాలయంలో దరఖాస్తు పెట్టుకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. "సైట్ ఓపెన్ కాలేదు", "తర్వాత పెడతాం" వంటి కారణాలతో దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుగా మార్క్ అయిన పిటిషన్లను సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, నిర్లక్ష్యంగా రిజెక్ట్ చేసే చర్యలు సహించబోమన్నారు. గతంలో కొన్ని బాధ్యతారాహిత్యపు సమాధానాలు తన దృష్టికి వచ్చాయని, ఇకపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించిన పిటిషన్లను సంబంధిత జిల్లా అధికారుల ద్వారా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని, అవసరమైన నిధులను ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్ లేదా శాఖల నిధుల ద్వారా సమకూర్చే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. నిధులు అందుబాటులో లేని పక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని కూడా నివేదికల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం అంచనాలు సిద్ధం చేసి ఫైళ్లను పంపడం వల్ల ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను సమగ్రంగా తెలియజేయాలని వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అసంబద్ధమైన సమాధానాలు అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోర్టు వ్యవహారాలు లేదా చట్టపరమైన అంశాలకు సంబంధించిన కేసుల్లోనూ ప్రజలకు సమయానుకూల సమాచారం అందించి నమ్మకం కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, గత వారం నిర్వహించిన స్పందన కార్యక్రమం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు వారాలకే పరిమితం చేయకుండా నిరంతరం కొనసాగిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం ఫైళ్లను ఒక శాఖ నుండి మరో శాఖకు పంపించడం కాకుండా పనులు పూర్తయ్యేలా అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ బిల్లులకు సంబంధించి రూ.49 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారని, ఇలాంటి ఆర్థిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ సహా అన్ని శాఖల అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

దొర్నిపాడు మండలం రామచంద్రపురం-ఫాంపల్లి గ్రామానికి చెందిన రాళ్లబండి హరికృష్ణ తన సర్వే నంబర్ 476/1/2లోని సుమారు 3.60 సెంట్ల వ్యవసాయ భూమి కేసీ కాలువలో పేరుకుపోయిన పూడిక కారణంగా ప్రభావితమైందని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలువ పూడిక తొలగించి నష్టాన్ని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన కాల్వ సుబ్బమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి జీవనోపాధికి వితంతు పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేశారు. ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణం, క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



# స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్ కల్పించాలి



**స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్ కల్పించాలని**

**కమ్మరి పార్వతమ్మ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్), డెడికేటెడ్ కమిషన్ చైర్మన్. కి.కమ్మరి పార్వతమ్మ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ విన్నవించే మనవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ ( కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు,) పంచ వృత్తులుగా పిలవబడి రాష్ట్రంలో బీసీ- బి (21)కులముగా గుర్తించబడి ఉన్నాము, నేను నా పదవి స్వీకరించిన నాటి నుండి రాష్ట్ర పర్యటనలో భాగంగా వివిధ జిల్లాలు నియోజకవర్గాలలో పర్యటించి విశ్వబ్రాహ్మణుల స్థితిగతులపై అనేక వృత్తి సంఘాల నాయకులు, ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబాటు గురైన విధానాల పై చాలా నివేదికలు,వినతి పత్రాలు, నాకు సమర్పించి ఉన్నారు, వాటిని సదరు నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యేలకు ముఖ్య నాయకులకు సమర్పించి ఉన్నాము కానీ నేటికీ అవి నెరవేరలేదు, కారణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చట్టసభల్లో మా విశ్వబ్రాహ్మణ కులానికి ప్రాతినిధ్యం లేకపోవటమే,... వాటన్నిటిని పరిశీలించి క్రోడీకరించి, తమరికి మా కమ్యూనిటీకి న్యాయమైన రాజ్యాంగ పరంగా చెంద వలసిన హక్కులను మీ ముందు ఉంచుతున్నాను తమరు పరిశీలించి మాకు తగు న్యాయం చేయవలసిందిగా గౌరవనీయులు శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా ఐఏఎస్ (రిటైర్డ్), డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ కి వినతి పత్రం సవినయంగా సమర్పిస్తున్నాను.

డిమాండ్స్:-

1). రాష్ట్ర జనాభాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆరవ అతిపెద్ద బీసీ వృత్తి కులాలుగా ఉన్న మేము, స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్ కల్పించాలని మరియు చట్టసభల్లో 2 ఎమ్మెల్యే స్థానాలు,1 ఎమ్మెల్సీ, 1 ఎంపీ సీట్లు కేటాయించి, రాజ్యాంగబద్ధమైన (రిజర్వేషన్)హక్కు కల్పించి, రాజకీయ పదవులలో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి( కల్పించి) ఆర్థికంగా, సామాజికంగా మా విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ ఎదుగుదలకు అవకాశం కల్పించాలని,

2). మా కుల దూషణ( చారి, పప్పుచారు, కంసాలి వాడు,హంసలోడు, హౌసల) అనే పదాలను నిషేధించి అన్న వారిని లేదా ఆ పదాలతో దూషించిన వారిని బీసీ క్రిమిలేయర్ చట్ట ప్రకారం శిక్ష అర్హులుగా చట్ట సవరణ చేసి మాకు గల ఆత్మగౌరవాన్ని కాపాడి, మాకు కల్పించిన మా హక్కులను కాపాడాలని మనవి

3). మానవ దైనందిన జీవితంలో ప్రతి విషయంలోనూ మా యొక్క విశ్వబ్రాహ్మణ కులవృత్తులతో మమేకమై ఉన్నటువంటి అన్ని పనులను ఎటువంటి సంకోచం లేకుండా అన్ని వర్గాల వారు ఉపయోగించుకుంటూనే ఉంటారు. కానీ ముఖ్యమైన దేవస్థానాల పాలకమండలిలో కానీ సమాజంలో ఉన్నటువంటి అనేక సంస్థలలో మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నారు .ఆరవ అతిపెద్ద బీసీ కులంగా ఉన్న ....అతి తక్కువ జనాభా ఉన్న కులాలకు ఇస్తున్నటువంటి కనీస ప్రాముఖ్యత ఇవ్వకపోవడం మాపై చూపిస్తున్నటువంటి వివక్షగా మా విశ్వబ్రాహ్మణుల మనోగతం, దయచేసి మీరు గుర్తించగలరు, మీ కాల పరిమితిలో ఒక ఉన్నతమైనటువంటి నిర్ణయంతో తగు న్యాయం చేయగలరని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా మా జాతి ప్రతినిధిగా మీకు సవినియంగా తెలియజేస్తున్నాను.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి మే 22 వ తేదీ వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ క్రింది విధంగా

ఓవర్ స్పీడ్ చేసిన 3,449 మంది పై ,హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 2,771 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 949 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 3,552 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 6,828 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**రుద్రవరం ప్రతినిధి మే 23 (నంది పత్రిక):** మండలంలోని మాచినేని పల్లె గ్రామానికి చెందిన షేక్ మా భాష( 35) అనే వ్యక్తి అప్పుల బాధ తరలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జయప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మృతుడు మద్యానికి అలవాటు పడి తన అవసరాల కోసం మరియు ఇంటి లోన్ కలిపి మొత్తం సుమారు 14 లక్షల మేర అప్పులు చేసి వాటిని తీర్చలేక ఈనెల18. వ తేదీ మద్యం లో పురుగుల మందు కలుపుకుని తాగాడన్నారు. అతన్ని చికిత్స నిమిత్తం బంధువులుకర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. కోలుకోలేక కర్నూల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడన్నారు. మృతునికిభార్య కుమారుడు ,కుమార్తె ఉన్నారన్నారు. మృతుని తల్లి షేక్ అబ్దుల్ బీబీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# మంత్రాలయం బస్టాండ్‌ను సందర్శించిన ఆర్టీసీ ఈడీ



**మంత్రాలయం , మే 23, ;-** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఈడీ బ్రహ్మానంద రెడ్డి శనివారం సందర్శించారు. బస్టాండ్‌లోని తాగునీటి వసతి, మరుగుదొడ్లు, భక్తుల విశ్రాంతి ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మంత్రాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బస్టాండ్ లో పరిశుభ్రత పాటించాలని, తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఈడీ స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ లక్ష్యమని, ఇందులో ఎటువంటి అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు.అనంతరం ఆర్ఎం శ్రీనివాసులు, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడుతో కలిసి బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.


## హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు - విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**కాశినాయన మే 23 (నంది పత్రిక):**హరిత ఫౌండేషన్ సహకారం తో కాశినాయన మండలం, రెడ్డి కొట్టాల , జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయిని, హరిత ఫౌండేషన్ కోఆర్డినేటర్, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత బండి పరిమళ జ్యోతి తన పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ వేసవి శిక్షణకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. చివరి రోజు సమ్మర్ క్యాంపుకు 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. పరిమళ జ్యోతి విద్యార్థులకు డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ మీద పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మొదటి బహుమతి వహీదా ,రెండవ బహుమతి నిఖిత, మూడవ బహుమతి గిరిధర్ కు మరియు 13 మందికి కన్సోలేషన్ బహుమతులను పాఠశాల పిఎస్ హెచ్ఎం ఖదీర్ భాష,భాష చేతుల మీదుగా బహుమతులను ఇవ్వడం జరిగింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాసిం వల్లి విద్యార్థులకు పర్యావరణం మీద సందేశం అందించారు మరియు హరిత ఫౌండేషన్ ఫౌండర్ అయినటువంటి డాక్టర్ ఫణి రాజ కుమార్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు డాక్టర్ ఫణి రాజ కుమార్ ఉపాధ్యాయిని పరిమళ జ్యోతి కి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తూరు ఆలయ అభివృద్ధికి 70 వేలు విరాళం..!

## -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**నంది పత్రిక.పాణ్యం ప్రతినిధి. మే 23.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 70 వేలు భక్తులు శనివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన చిన్న జగదీష్ ధర్మపత్ని గీత వారి కుటుంబ సభ్యులు, వారికి శ్రీ స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా ఆలయమునకు 70 వేలు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్ర పటము, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య



**బద్వేల్, మే 23 (నంది పత్రిక):**బద్వేల్ మండలం అనంతరాజు పురం విలేజి హెల్త్ క్లినిక్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నందు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పర్యవేక్షించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు క్షయ వ్యాధి, పోలియో ధనుర్వాతం, డిఫ్తీరియా కక్కాయి దగ్గు నిమోనియమొ" వ్యాదులు రాకుండా సరైన సమయంలో టీకాలు ఇప్పించవలసినదిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమైనది అదేవిధంగా 14 నుంచి 15 సంవత్సరాలు బాలికలకు గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్ పి వాక్సిన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తముగా ఉచితముగా అందించడము జరుగును కావున 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ సదా అవకాశమును సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె లో వినియోగించవలసినదిగా అవగాహన కల్పించడమైనది అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను వ్యక్తిగత పరిశుభ్రత మరియు నీటి ద్వారా వచ్చు అంటువ్యాధుల పైన సీజన్ లోవచ్చు అంటువ్యాధుల పైన ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది . ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగలక్ష్మమ్మ లక్ష్మీనారాయణమ్మ ఆశా కార్యకర్తలు కృష్ణవేణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం అయినది.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**రుద్రవరం ప్రతినిధి మే 23 (నంది పత్రిక):**నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూరుద్రవరం మండల గ్రామ ప్రజలకు మరియు ఆలమూరు & రుద్రవరం & చిన్న కంబలూరు & ఎల్లావత్తల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులకు ప్రజలకు వినియోగదారులకు తెలియజేయడం ఏమనగా నేడు 24-05-2026 వ తేదీన నాలుగోవ ఆదివారం కనుక సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కలదు కావున ఉదయం 09-00 గంటల నుండి మధ్యాహ్నం 01-00 గంటల వరకు సప్లై ఉండదు .కావున ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది. అలాగే త్రీ ఫేస్ సప్లై టైంని కూడా చేంజ్ చేయడం జరిగినది టైం 03-00 టు 09-00 :- 06-00 గంటలు మిగిలిన మూడు గంటల సప్లై షట్ డౌన్ పూర్తి అయిపోయిన తర్వాత సప్లై ఇవ్వడం జరుగుతుందన్నారు.

# 30 రోజుల్లో పెండింగ్ గోదాముల నిర్మాణం పూర్తి చేయాలి

## రైతులకు మెరుగైన నిల్వ సదుపాయాల కల్పనకు శాఖల సమన్వయంతో చర్యలు

## జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల బ్యూరో, మే 23(నంది పత్రిక):-** వ్యవసాయ మౌలిక వసతుల నిధి పథకం కింద జిల్లాలో నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోదాముల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సహకార అధికారులను ఆదేశించారు. శనివారం జేసీ ఛాంబర్ లో గోదాముల పురోగతిపై జిల్లా స్థాయి అమలు కమిటీ 9వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోదాముల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు గోదాముల నిర్మాణ పనులను 30 రోజులలోగా పూర్తి చేసి సంబంధిత సహకార సంఘాలకు అప్పగించాలని మార్కెటింగ్ శాఖ డిఇని ఆదేశించారు. అలాగే పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణం పూర్తయి ఇంకా అప్పగించని గోదాములకు సంబంధించిన పనులను పూర్తి చేసి, నివేదికలను 15 రోజులలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పూర్తి అయిన గోదాములకు రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పథకం అమలులో భాగంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, రైతులకు మెరుగైన నిల్వ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జేసీ ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి ఎన్. రామాంజనేయులు, జిల్లా పరిషత్ డెప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీసీసీబీ అధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, వ్యవసాయ మార్కెటింగ్, ఉద్యాన, విద్యుత్ శాఖల అధికారులు సంబంధిత సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇరాన్‌తో శాంతి ఒప్పందం.. తుది దశలో ఉందన్న ట్రంప్!

ఇరాన్‌తో ఒక విస్తృత శాంతి ఒప్పందం దాదాపు ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ ఒప్పందం తుది దశలో ఉందని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. శనివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ ఒప్పందంపై పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, టర్కీ, ఈజిప్ట్, జోర్డాన్, బహ్రెయిన్ దేశాల అధినేతలతో ఫోన్‌లో చర్చలు జరిపినట్లు ట్రంప్ వివరించారు.ఇరాన్‌తో

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ప్రజలు భాగస్వాములు కావాలి:

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 23నంది పత్రిక** తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం ఉదయం నారాయణపురం వద్ద ఉన్న చేపల మార్కెట్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలు, కార్పోరేషన్స్ లో జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నాలుగు వారాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో అంశంతో నగరాన్ని శుభ్రపరచడమే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్వచ్ఛసర్వేక్షణ్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి మూడవ శనివారం పరిశుభ్ర నగరాలు, పంచాయితీల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ దేవికుమారి, డి.ఈ. లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పందుల పెంపకాన్ని తొలగించాలి



**కొత్తపల్లి - నంది పత్రిక :** దుద్యాల గ్రామానికి సమీపంలోని పందుల పెంపకాన్ని తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్థులు రఫీ, రబ్బాని, ముర్తుజావలిలు అధికారులను కోరారు. శనిఆరం మండల ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణిలకు పందుల పెంపకాన్ని తొలగించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. దుద్యాల నుంచి ఆత్మకూరుకు వెల్లే రహదారి ప్రక్కన ఓ రైతుపొలాన్ని లీజుకు తీసుకొని షెడ్డువేసి అందులో పందులను పెంపకం చేస్తున్నారన్నారు. పందుల పెంపకం వల్ల అటువైపుగా వెల్లే టప్పుడు దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అదేవిధంగా పందులు గ్రామంలోనికి వచ్చి ఇల్లచుట్టు తిరుగుతున్నాయని అధికారులకు చెప్పారు. వాటిని నివారించపోతే ప్రజలు అనారోగ్యాల భారీన పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే పందుల పెంపకాన్ని అక్కడినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# సంత జూటూరును సందర్శించిన డి ఎల్ డి ఓ అన్వరాబేగం



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 23 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జుటూరు గ్రామ సచివాలయాన్ని ఆత్మకూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బేగం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందితో డి ఎల్ డి వో మాట్లాడుతూ గ్రామంలో హరిత రాయబారులు సేకరించిన తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు ను సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా జనరేట్ చేయడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న వివిధ సర్వేలకు సంబంధించిన ప్రగతిని గురించి ఆమె విచారించారు. సచివాలయంలోని రిజిస్టర్లను, డి ఎల్ డి వో అన్వరాబేగం పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శి వెంకట చౌడయ్య, తదితరులు ఉన్నారు.

# ఎవరికి భయపడవద్దు - ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా --మాజీ మంత్రి బుగ్గన

**బేతంచెర్ల మే23 ( నందిపత్రిక ).** స్థానిక సంస్థల సమరం ఆసన్నమైందని ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చు నని, వాటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని,రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వైసిపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిఎల్ఎలు,పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు అభిమానులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజయం సాధించడానికి కృషి చేయాలని, ఎవరికి భయపడ వలసిన పనిలేదని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.అదేవిధంగా స్థానిక సమరంలో విజయం సాధిస్తే 2029 ఎన్నికల నాటికి మరింతగా పార్టీ బలోపేతం చేస్తూ విజయం సాధించడానికి సులభంగా ఉంటుందని సూచించారు.కావున ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేసి విజయానికి తోడ్పాటు అందించడానికి కృషి చేయాలి అన్నారు.పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే బాధ్యత తనపై ఉందని, నేను చూసుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, వైసిపి మండల సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం పాలక మండలి మాజీ చైర్మన్ సిహెచ్.లక్ష్మిరెడ్డి,నంద్యాల జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, బేతంచెర్ల టౌన్, మండల,బిఎల్ఎలు,కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, ఆయా కమిటీల అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.



# కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలి

**బీసీ రిజర్వేషన్లపై సమగ్ర వివరాలు సేకరించాలి**

**గ్రామసభల్లో సర్వే వివరాల ప్రదర్శనకు ఏర్పాట్లు**

**బీసీ సంఘాల నుంచి వినతులు స్వీకరించిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా**

**నంద్యాల బ్యూరో, మే 23(నంది పత్రిక):–** గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధ్యయనం నిర్వహిస్తున్న నేపథ్యంలో... బీసీ సంఘాల నాయకుల నుంచి వినతిపత్రాలను డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి డి.సి.ఎస్. రాజు, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని బీసీ జనాభాకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను సేకరించాలని అధికారులను సూచించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విశ్వసనీయమైన డేటాను సిద్ధం చేయాలన్నారు. కులగణన ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీలు సహా వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు ఎన్ని స్థానాలు రిజర్వ్ చేయబడ్డాయి, వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి, అలాగే అన్‌రిజర్వ్ కేటగిరీల్లో బీసీలు ఎంతమంది ఎన్నికయ్యారు అనే వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. కులగణనకు సంబంధించిన డేటా మైగ్రేషన్ విజయవంతంగా పూర్తయిందని అధికారులు తెలియజేయగా, సర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతతో నిర్వహించాలని కమిషన్ చైర్మన్ ఆదేశించారు. సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం వచ్చే వారం రోజుల్లో సూపర్ చెక్ నిర్వహించి, తనిఖీ నివేదికలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అధికారులను సూచించారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బీసీ కులాల కవరేజ్ ఎలా ఉందన్న అంశంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ కులాలకు చెందిన విద్యార్థుల నమోదు వివరాలు (ఎన్‌రోల్‌మెంట్) సేకరించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన వివరాలను త్వరలో గ్రామసభల్లో ప్రదర్శించి ప్రజల ధృవీకరణకు ఉంచనున్నట్లు తెలిపారు. పేర్లు, విద్యార్హతలు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సవరించుకునే అవకాశం కల్పించి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియ తప్పనిసరిగా చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎస్‌డీ శాఖ ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించి జిల్లాలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించేందుకు డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డెడికేటెడ్ కమిషన్‌కు అందిన వినతులు.. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల జాబితాలో వాల్మీకులు మొదటి స్థానంలో ఉన్నారని, వారిని ఎస్టీ లేదా ఎస్సీ జాబితాలో చేర్చాలని జాతీయ వాల్మీకి ఐక్య పోరాట సమితి నాయకులు కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. బీసీ రిజర్వేషన్ శాతం పెంచడం ద్వారా రాజకీయంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో వడ్డెర బాతి సుమారు రెండు లక్షల జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటుతనంలో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నంద్యాల జిల్లా వడ్డెర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆధునిక పరిశ్రమలు, యంత్రాల వినియోగం పెరగడంతో విశ్వబ్రాహ్మణులకు చెందిన సంప్రదాయ చేతివృత్తులు క్షీణిస్తున్నాయని, కుటుంబ పోషణతో పాటు చేతివృత్తుల సంరక్షణ కోసం ఉపాధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు మరియు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ నంద్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ (భక్తజన) సేవా సంఘం నాయకులు కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు.




# ఇంధన పొదుపుకు జిల్లా అధికారుల సమిష్టి ప్రయాణం

**“వన్ మంత్ - ఫోర్ విజిట్”లో బస్సుల వినియోగంతో వినూత్న సందేశం**

**ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 23(నంది పత్రిక):–** ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “వన్ మంత్ – ఫోర్ విజిట్” కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులే ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ మరియు మండల స్థాయి అధికారులు తమ తమ వ్యక్తిగత వాహనాలలో కాకుండా, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై “వన్ మంత్ – ఫోర్ విజిట్” కార్యక్రమం కింద ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు లేదా పర్యటనల సందర్భాల్లో పలువురు అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి..!

**శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ , మే 23 నందిపత్రిక**
ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని,సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్,కేఎంసి కమిషనర్ హెచ్.ఎస్.భావన, ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే, డిఆర్వో మల్లికార్జునుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో బక్రీద్ పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు.ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాల ప్రజలుసహనం, సంయమనంతో సంతోషంగా...సాంప్రదాయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగ ను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా.. స్ప్రెడ్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే.. అన్ని మతాల చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

స్లాటర్ హౌస్ ల వద్ద శానిటేషన్,మంచినీటి సరఫరా చేయాలని,అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మండలంలో కూడా పీఎస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి.. సంబందిత పంచాయతీ,రెవెన్యూ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి



సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను చేస్తామని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యాత్మక స్లాటర్ హౌస్ ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్లాటర్ హౌస్ కు వెళ్లే జీవాలు తప్పక పశుసంవర్ధక శాఖ అధికారి ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలో బక్రీద్ పండుగ నిర్వహణకు సంబంధించి ఎస్ఓపి ప్రకారం చేపట్టాల్సిన చర్యలు, విధి విధానాలను వివరిస్తూ.. సంబంధిత జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా, ప్రాసిక్యూట్ అడ్మిన్ డీడీ, రెవిన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖ, పంచాయతీ శాఖ, ఫైర్ శాఖ అధికారులు జిల్లా అధికారులు,పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారాక్వాట్ గడ్డి మందు పూర్తిగా నిషేధం

**353 లీటర్ల గడ్డి మందు అమ్మకాలు నిలుపుదల**

**పారాక్వాట్ గడ్డి మందు వల్ల పలు రకాల అనారోగ్య సమస్యలు**

**ఏవో నాగేశ్వర్ రెడ్డి**



**మహానంది, మే 23 (నంది పత్రిక):–** పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందును ప్రభుత్వం పూర్తిగా నిషేధించినట్లు మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం గాజులపల్లి గ్రామములో పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో 353 లీటర్ల గడ్డి మందు అమ్మకాలు నిలుపుదల చేసామన్నారు.ప్రాణానికి హాని కలిగించే ప్రమాదకరమైన పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందును 60 రోజులపాటు పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.పారాక్వాట్ గడ్డి మందు వలన వాతావరణ కాలుష్యం పెరుగుతుందని అన్నారు. వైద్యులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కూడిన నిపుణుల కమిటీ రూపొందించిన పూర్తి నివేదికల ఆధారంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ముఖ్యంగా అరటి పంటలో కలుపు నివారణకు రైతులు ఈ గడ్డి మందును వినియోగిస్తున్నారని,తక్కువ ధరకు లభించడం, సత్వరంగా ఫలితాలు ఇవ్వడం వల్ల దీనికి డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. విషపూరితమైన ఈ గడ్డి మందును ఉపయోగించడం వల్ల వివిధ వ్యాధులు బారిన పడే ప్రమాదముందని, కిడ్నీలు దెబ్బతినడం, కాలేయం దెబ్బతినడం, పార్కిన్సన్ వ్యాధి వచ్చే అవకాశముందని తెలిపారు. ఈ గడ్డి మందుపై ప్రభుత్వం నిషేధం విధించిందని, మే 22 నుండి 60 రోజులపాటు ఈ గడ్డి మందుల అమ్మకాలు, వినియోగం, నిల్వపై నిషేధం విధించినట్లు తెలిపారు. మండలంలోని పురుగుమందుల దుకాణాల్లో ఈ నిషేధిత పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందును అమ్మకాలు చేయకూడదని డీలర్లకు ఏవో హెచ్చరించారు.అమ్మిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందఅన్నారు.



# బనగానపల్లె లో జూన్ 1నుండి ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ... ఎలోక్టరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్

**బనగానపల్లె మే 23నందిపత్రిక** 140 వ బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం లో జూన్ 1 నుండి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం మిర్వహించబడునని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి శివప్రసాద్ రెడ్డి . శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఆర్ సి హెచ్ ఐ/ 226 ాౡ= – 20 26 / 2026 భారత ఎన్నికల సంఘం 14.5 20 26 తేదీన దేశంలోని 16 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత ప్రాంతాలతో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (స్పెషల్ ఇన్ టెన్సవ్ రెవిషన్ – సర్ ) పేజ్ 111 నిర్వహించునున్నట్లు ప్రకటించింది ఈ పేజ్ 111 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా చేర్చబడింది దీననుసరించి బనగానపల్లె నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం 1/7/ 20 26 అర్హత తేదీగా నిర్వహించబడును భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం క్రమ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి

1) సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ మరియు ముద్రణ 5/ 6/ 2026 నుండి 14/ 6 /20 26 వరకు 2) బూతు స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ ఎస్) ఇంటింటి సర్వే 15/ 6 /20 26 నుండి 14/7 /20 26 వరకు

3) పోలింగ్ కేంద్రాల పునర్వ్యస్తీకరణ 14/ 7/ 20 26 లోపు 4) ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ 21 /7 /20 26 5) అభ్యంతరాలు మరియు దరఖాస్తుల స్వీకరణ 21/ 7/ 20 26 నుండి20/ 8/ 20 26 వరకు 6) అభ్యంతరాలు మరియు దరఖాస్తుల పరిష్కారం 21/ 7/ 20 26 నుండి 18/ 9 /20 26 వరకు 7) తుది ఓటరు జాబితా ప్రచురణ 22 /9/ 20 26 భారత ఎన్నికల సంఘం తెలిపిన ప్రకారం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఓటర్లు రాజకీయ పార్టీలు మరియు ఎన్నికల యంత్రాంగం భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించబడే ప్రక్రియ ఇంటింటి సర్వే దశలో బూతు స్థాయి అధికారులు (బి ఎల్ ఓ ఎస్ ) ఓటర్ల వివరాలను ధ్రువీకరించనున్నారు

అందువలన బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు బిఎల్ఓ లకు పూర్తి సహకారం అందించి ఓటరు జాబితాలను కచ్చితత్వం మరియు పార దర్శకతకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది ఎన్నికల అధికారి శివప్రసాద్ రెడ్డి తెలిపారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన చేయాలి- ఆర్డీవో విశ్వనాథ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 23,నంది పత్రిక** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపకల్పన కోసం రెవెన్యూ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేయాలని నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ విశ్వనాథ్ మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి పరిశీలనను గడువులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. బూతులెవెల్ అధికారులు జూన్ 15 నుండి జులై 14 వరకు ఇంటింటి సర్వే నిర్వహించ నున్నారన్నారు. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, అలాగే మరణించిన వారి ఓట్లను తొలగించేందుకు రాజకీయ పార్టీల నాయకులు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించు కోవాలన్నారు. వివిధ పార్టీల బూతులెవెల్ ఏజెంట్లు, బూతులెవెల్ అధికారులు సమన్వయంతో సర్వేణు పార్ధర్శకంగా నిర్వహించి, ఆ వివరాలను ఎమ్మార్వో ఆఫీసులో సమర్పించాలని కోరారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయడంలో పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, ఇతర మండలాల తహశీల్దార్లు, టిడిపి, బిజెపి, జనసేన, వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సముద్ర జీవుల వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత.

**తాబేలను ప్రేమిద్దాం - సంరక్షిద్దాం**

**వన్యప్రాణి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**నరసాపురం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్,**

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి.**

నరసాపురం బ్యూరో చీఫ్ మే 23నంది పత్రిక తాబేళ్ళ సంరక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి వుండాలని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. ప్రపంచ తాబేళ్ళ దినోత్సవం పుష్కరించు కొని శనివారం పేరుపాలెం బీచ్ లో అటవీ శాఖ సంరక్షించిన 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలను సముద్రంలోనికి వదిలే కార్యక్రమంలో నరసాపురం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశా కిరణ్, తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ లు సామూహికంగా 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలనుపేరుపాలెం బీచ్ వద్ద సముద్రంలోనికి వదిలారు. వదిలిన తాబేళ్ల పిల్లలు సముద్రపు అలల వెంబడి సముద్రంలోకి సురక్షితంగా చేరుకున్నాయి.

ప్రపంచ తాబేళ్ల దినోత్సవం లో భాగంగా "తాబెళ్లను ప్రేమిదాం" అనే అంశం పై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఆలివ్ రెడ్లీ తాబేళ్లు చాలా అరుదుగా కనిపించే జాతులలో ఒకటని అన్నారు. ఇటువంటి అరుదైన జాతులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని అన్నారు. సముద్ర తాబేళ్లను మరియు వాటి ఆవాసాలు అంతరించిపోకుండా కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కె.పి పాలెం, పేరుపాలెం బీచ్ లను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బీచ్ లను అభివృద్ధి చేసి సుందరీకరంగా తీర్చిదిద్ది నరసాపురంను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. టూరిజం అభివృద్ధి వలన గ్రామాలు అభివృద్ధి చెంది, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ సమస్య నివారించవచ్చని అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అరుదుగా కనిపించే ఆలివ్ రెడ్లీ తాబేళ్ళు సంతతిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాక, ప్రజలపై కూడా ఉందని అన్నారు. బియ్యపుతిప్ప నుంచి మోళ్ళపర్రు వరకు 18 కిలోమీటర్లు మేర తీరప్రాంతం వెంబడి 78 తాబెళ్ళు సముద్ర తీర ప్రాంతాలకు వచ్చి 8,620 గుడ్లు పెట్టాయని, వాటిలో కంపాస్ స్కీం క్రింద ఆలీవ్ రిడ్లీ డటిల్ కన్వర్జేషన్ స్కీం క్రింద పేరుపాలెం పెదమైనవారిలంక ప్రాంతాలలో తాబేళ్ల గుడ్ల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాటిని పొదిగించి నేటి వరకు 5,164 తాబేళ్ల పిల్లలను సముద్రంలోనికి వదలడం జరిగిందని అన్నారు. ఇటువంటి అరుదైన జాతి ఒరిస్సా ప్రాంతంలోని ఎక్కువగా కనిపిస్తాయని, ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్లో కూడా ఇటువంటి సంపద ఉండటం అదృష్టంగా భావించాలని అన్నారు. గుడ్లను సంరక్షించి సముద్రాలలో విడిచి పెట్టడం వలన 60 శాతం వరకు వీటి సంతత వృద్ధి చెందిందని అన్నారు. సముద్ర, మత్స్య సంపదను సంరక్షించుకోవడం వలన జాతీయ సంపదను పర్యవేక్షించుకున్న వారం అవుతామని అన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు, నెస్ట్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో బీచ్ లో ప్రతి శనివారం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుచున్నదని అన్నారు. బీచ్ ఒడ్డున పడవేసిన ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి వాటిని బయటకు పంపడం జరుగుతుందని అన్నారు. దీనివలన సముద్రపు జలాలు కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. నరసాపురం తీరప్రాంతంలోని బీచ్ లను సుందరీకరణ చేసి టూరిజన్ని అభివృద్ధి చేయటం వలన గ్రామాలు అభివృద్ధి చెంది, యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు.అనంతరం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశా కిరణ్ లు బీచ్ లో టూరిజం బైకులపై కొద్దిసేపు రైడ్ చేసి పర్యాటకులను ఆకర్షించి, ఆనందోత్సాహాలను నింపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం.కరుణాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.రాంప్రసాద్, స్పెస్ ఎన్జీవో కోఆర్డినేషన్ జిఎం కృష్ణారావు, టిడిపి ఇన్చార్జి నాయకులు రామరాజు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు.




సిరివెళ్ల..(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం పొలిమేరలో గల సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ రేచర్ల నాగేంద్రుడు ఆళ్లగడ్డ లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని నంద్యాల జిల్లా కలెక్టర్ గారికి సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనుల గురించి ఆటంకం కలిగించకుండా అటవీ శాఖ అధికారులను ఆదేశించాలని కోరారు.. దేవాలయ అభివృద్ధి పనులు ప్రహరీ గోడ గదులకు పైపులైను ఇలాంటి పనులకు అడవి శాఖ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని ఈ దేవాలయానికి అధిక సంఖ్యలో దేవుని దర్శించుకోవడానికి భక్తులు వస్తుంటారని వచ్చిన వారందరికీ అన్ని సౌకర్యాలు కల్పించాలని అభివృద్ధి పనులు చేస్తుంటే ఆటంకాలు ఏర్పడుతున్నాయని వారు తెలిపారు.




# స్వచ్ఛ నర్సాపురం లక్ష్యంగా "ఆపరేషన్ క్లీన్ స్వీప్"



**పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత .ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.**

**మిష్టి భాగస్వామ్యంతో సమస్యలేని పట్టణంగా నర్సాపురం రూపుదిద్దుకుంటుంది**

**జాయింట్ కలెక్టర్ మరియు నరసాపురం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**

నరసాపురం బ్యూరో చీఫ్ మే 23నంది పత్రిక రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా నర్సాపురం పట్టణంలో శనివారం విస్తృత పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పాల్గొని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్టీమర్ రోడ్డులో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత కార్యక్రమంలో వీరిరువురు స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రపరిచారు. చెత్త తొలగింపు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుధ్య కార్మికులతో కలిసి పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమానికి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నర్సాపురం పట్టణాన్ని స్వచ్ఛమైన, అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రజాప్రతినిధులు లేదా అధికారులతో మాత్రమే సాధ్యంకాదని, ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి వద్ద చెత్తను సక్రమంగా వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు సూచించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నరసాపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 22 నుండి జూన్ 20, 2026 వరకు నాలుగు వారాల పాటు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతో ముమ్మర పారిశుధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త తొలగింపు, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. రెండవ వారంలో ప్రధాన, ఉప డ్రైన్లలో పూడికతీత పనులు, ఇరుకు సందుల్లో శుభ్రత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మూడవ వారంలో నివాస మరియు వాణిజ్య సముదాయాలలో 100 శాతం తడి-పొడి చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించడంతో పాటు బల్క్ వేస్ట్ ఉత్పత్తిదారులచే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల అమలుపై చర్యలు తీసుకుంటామని వివరించారు. నాలుగో వారంలో అన్ని పబ్లిక్ మరియు కమ్యూనిటీ మరుగుదొడ్ల సంపూర్ణ శానిటైజేషన్, చెత్త వేయబడే సమస్యాత్మక ప్రాంతాల నిర్మూలన, ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే 45 రోజులలో నర్సాపురం పట్టణాన్ని సమస్యలేని, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..






# నేడు బనగానపల్లె నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు

బనగానపల్లె మే 23నందిపత్రిక తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవ ప్రతీక అయిన మహానాడు – 2026 సందర్భంగ బనగానపల్లె లో ఆదివారం మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడు జరగనున్నట్లు మంత్రి కార్యాలయం శనివారం తెలిపారు.ఈ కార్యక్రమం పట్టణంలోని జి ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్,లో . ఉదయం 8:00 గంటలకు మొదలు అవుతుందని మినీ మహానాడుకు పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, మండల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, బీసీజేఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నమ్మకమే మనిషికి అసలైన ఊపిరి



నంది పత్రిక:మనిషి జీవితం నమ్మకంపునాదుల మీద సాగుతుందివ్యక్తుల మధ్య ఉత్పత్తి దారుల మధ్య ఉన్న నమ్మకమే వ్యాపార అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందినమ్మకం వమ్మైతే జీవితంసమస్యల సుడి గుండమైఅర్ధాంతంగానే ముగిసిపోతుంది.దంపతుల మధ్య నమ్మకమే సంసార రథాన్ని నడిపిస్తుందివ్యక్తుల మధ్య కోరికల ఏకీకరణ నమ్మకానికి దారి చూపుతుందిఇంటికి పునాది ఎంత ముఖ్యమోబంధానికి నమ్మకం అంతే ముఖ్యంగుండెల్లోనిజాయితీ లేకపోతేమనుషుల మధ్య మమకారం మిగలదు ఆర్ధత అంతరిస్తుందినమ్మకం కోల్పోయిన మనిషి జీవితం అనుమానపు ముళ్ళ బాటలో సాగే పయనం లాంటిదినరకానికిప్రతిరూపమైవేధిస్తుందినమ్మకమే మనిషికి నిజమైన ఊపిరినాణ్యతతో చేసే పనులతోనే నిజమైన వెలుగు వస్తుంది.నమ్మకం నాణ్యత లేని జీవితంవ్యధాభరితంఅందోళనలకు నిలయంమాట ఇస్తే తప్పని వ్యక్తిత్వంనమ్మకానికి నిలువెత్తు రూపం మాటల్లో చూపే మోసాలు కాదు చేతుల్లో చూపే నమ్మకమే నిన్ను సమాజంలో స్ఫూర్తిగా నిలుపుతుంది.ఊపిరి లేనిదే మనిషి బతుకడుఉనికి లేనిదే గుర్తింపు రాదు నమ్మకం నాణ్యతతోడుంటే నీ కీర్తి ఎప్పటికీ చెడిపోదునమ్మకం అనే వృక్షాన్ని పెంచుదాం.మోసం కుట్రలు లేని వికసితభారత్ లక్ష్య సాధనకు అంకితమై భారత కీర్తిప్రతిష్ఠలు పెంచుదాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులుతెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరంకాలమిస్ట్ రచయిత

## మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలు & మినీ మహానాడు

ఏలూరు దోహా (ఖతార్):మే 23నంది పత్రిక ఎన్ఆర్ఐ టీడీపీ ఖతార్ ఆధ్వర్యంలో, మద్దిపోటీ నరేష్ నాయకత్వంలో నిర్వహించిన స్వర్గీయ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు 104వ జయంతి వేడుకలు మరియు మినీ మహానాడు కార్యక్రమం దోహా, ఖతార్లో అత్యంత వైభవంగా, కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించబడింది. ఖతార్ నలుమూలల నుంచి, ముఖ్యంగా అల్ ఖోర్, రాస్ లాఫాన్, దుఖాన్, మెసాయిద్, అల్ వక్ర మరియు దోహా ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తెలుగు ప్రవాసులు తరలివచ్చి కార్యక్రమాన్ని మహా విజయవంతం చేశారు.సమావేశానికి అనూహ్యమైన స్పందన లభించగా, తెలుగు ప్రవాసులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. సభా ప్రాంగణం మొత్తం ఎన్టీఆర్ నినాదాలతో మారుమోగింది. ప్రజల భాగస్వామ్యం, క్రమశిక్షణ, ఉత్సాహం కార్యక్రమ విజయాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపాయి. ఖతార్లో తెలుగు సమాజ ఐక్యత, తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానానికి ఈ సభ నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎన్టీఆర్ సేవలను, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఆయన నాయకత్వాన్ని కొనియాడారు."మా తెలుగు తల్లికి మల్లెపూదండ" గీతంతో ప్రారంభమైన సభ దేశభక్తి, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగింది. చిన్నారుల సంప్రదాయ కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ పాత్రలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన సోలో యాక్ట్స్ ప్రేక్షకుల నుండి ఘనమైన స్పందన అందుకున్నాయి. తెలుగుదనాన్ని ఉట్టిపడేలా ఆకర్శించాయి సాంస్కృతిక కార్యక్రమాలు.అదేవిధంగా, లి"యుగపురుషుడు.. ఆంధ్రుల అన్న స్వర్గీయ పద్మశ్రీ డా. ఎన్టీఆర్ 104వ జయంతి సందర్భంగా రచించిన ప్రత్యేక గీతాన్ని" లిలిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ & సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి అధికారికంగా విడుదల చేశారు. ఈ గీతం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులను అలరించింది. సభలో భాగంగా పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యంగా దోహా నుండి విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం నగరాలకు వీలైనంత త్వరగా డైరెక్ట్ విమాన సర్వీసులు ప్రారంభించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానం చేశారు. అలాగే ఖతార్ మరియు గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న బ్లూ కాలర్ కార్మికులకు ఏపీఎన్ఆర్టీ సేవలను మరింత విస్తృతంగా అందించాలని కోరుతూ మంత్రి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ప్రవాస భారతీయుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా "ఎన్ఆర్ఐ గ్రీవెన్స్ సెల్" ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రపంచంలోని ఏ ప్రాంతంలో ఉన్నా తెలుగు ప్రవాసుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని తెలిపారు. చిన్న సమస్య వచ్చినా ప్రభుత్వం తరఫున తన బృందం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ మరియు డైనమిక్ నాయకుడు నారా లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రవాస ఆంధ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో దేశంలోనే అత్యుత్తమ అవకాశాల కేంద్రంగా అవతరిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా ఖతార్లో 25 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ, ఖతార్ అభివృద్ధికి తోడ్పాటుతో పాటు తెలుగు సమాజానికి విశిష్ట సేవలు అందించిన ప్రముఖులను ప్రత్యేకంగా సత్కరించారు. దీర్ఘకాలంగా సమాజ సేవలో అంకితభావంతో పనిచేసిన వారికి మంత్రి కొలుసు పార్థసారథి జ్ఞాపికలు అందజేసి అభినందించారు.మంత్రి గారు మాట్లాడుతూ, విదేశాల్లో ఉంటూ తెలుగు సంస్కృతి, ఐక్యతను కాపాడుతూ సమాజానికి సేవలందిస్తున్న ప్రవాస తెలుగువారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఖతార్లో తెలుగు సమాజాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్తున్న సీనియర్ సభ్యుల సేవలను కొనియాడుతూ, వారి అంకితభావం యువతకు ఆదర్శమని ప్రశంసించారు.

అనంతరం కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు, మినీ మహానాడు సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఖతార్ టీడీపీ నాయకులు,ఎమ్, రమేష్, పి, రవి, విక్రమ్, బి, రామారావు, జే, వి, వి, సత్యన్నారాయణ, ఎన్, నరేష్, ఎమ్, సత్యన్నారాయణ, కార్యకర్తలు, అభిమానులు మరియు తెలుగు ప్రవాసులు,తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సమ్మర్ క్యాంప్ లో భాగంగా మాక్ పార్లమెంటు నిర్వహణ.



**కేసముద్రం, మే 23(నంది పత్రిక):**పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శనివారం విద్యార్థుల చేత మాక్ పార్లమెంట్ నిర్వహించారు. దీనిలో భాగంగా నిజంగా పార్లమెంట్లో సమావేశాలు ఎలా జరుగుతాయో అలాగే నిర్వహించారు. ప్రశ్నోత్తరాల సమయం, ఒక బిల్లును ప్రవేశపెట్టడం, దాన్ని ఏవిధంగా ఆమోదింప చేయడం అనే అంశాలను ప్రదర్శిస్తూ, నిజమైన పార్లమెంటును తలపించేలా విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులకు పార్లమెంట్ మీద, అందులో జరిగే సమావేశాల మీద ప్రతి అంశంలో అవగాహన ఉండాలని, విద్యార్థులు ఇలాంటి ప్రదర్శన నిర్వహించడం చాలా బాగుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ ఎండల్లో సైతం విద్యార్థులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, సురేష్, లక్ష్మి కుమారి, శ్రీవిద్య, నాగయ్య , సమీనా తదితరులు పాల్గొన్నారు




# మతాలన్నీ సనాతనం వైపే!

సమాజంలో సామరస్యం సాధించాలంటే మతాల మధ్య కృత్రిమమైన అగాధాలను పూడ్చుకోవడం అవసరం. ఈ ఆలోచనలో భాగంగా ఈ రచయిత ఇక్కడ ఒక ప్రతిపాదన చేయదలుచుకున్నాడు. ప్రతిపాదనే సుమా!భాషలో రెండు ధోరణులు వున్నాయి. కొన్ని పదాలు తమ అసలైన అర్థంతోనే చెలామణిలో వుంటాయి. వీటిని 'ధాత్వర్థం' అనవచ్చు. మరికొన్ని పదాలు అసలైన అర్థాన్ని విడిచి మరో అర్థంలో చెలామణిలో వుంటాయి. వీటిని 'రూఢ్యర్థం' అనవచ్చు. ఉదాహరణకు 'అన్నం' అనే పదానికి 'తినుట' అనేది ధాత్వర్థం. కానీ ఈ అర్థం వాడుకలో లేదు. బియ్యమును వండివార్చినదే అన్నము అన్నది రూఢ్యర్థం. మతపారిభాషిక పదాలను గుర్తిస్తే చాలా పదాలు వాడుకలో అర్థభ్రంశమైనవి. అనగా వాటి అసలు అర్థం కోల్పోయి అపభ్రంశమైన అర్థాలతో చెలామణి అయ్యేవి. 'సనాతన ధర్మం' అనే పదం అట్లాంటిదే. సనాతన ధర్మానికి వున్న అసలైన అర్థం నుండి భారతీయులు చాలా దూరం వచ్చేసినారు. ఒక రాజకీయ పార్టీ సనాతన ధర్మాన్ని హైజాక్ చేసింది. వర్ణాశ్రమ ధర్మాలు ఆపాదించి, బ్రాహ్మణులు దానిని మతపరం చేసినారు. తమిళనాడులో డీఎంకే వంటి పార్టీలు సనాతన ధర్మాన్ని కులపరం చేసినాయి. ఒకసారి సనాతన ధర్మానికి ఏర్పడిన పెడర్థాలు పక్కకుపెట్టి పరిశీలన చేద్దాం. 'సనా' అంటే సృష్టికి పూర్వం వున్నది అని అర్థం. ధర్మం అంటే దానిని చేరుకునే మార్గం. సనాతన ధర్మం అంటే 'ఎప్పటినుండో వుంటూ, వర్తమానంలో కొనసాగుతూ, భవిష్యత్తులో కూడా కొనసాగేది' అని అర్థం. అనగా, ఈ ప్రపంచంలో 'నేను' అనే అస్తిత్వం ఒకటి ఏర్పడక ముందు, దానికి ఆధారమైన మూలసత్యం! మరింత స్పష్టత కోసం ఆధునిక విజ్ఞానశాస్త్రం ప్రకారం కూడా నిర్వచించుకోవలసిన అవసరం వుంది.విశ్వమంతా విద్యుత్ తరంగాలు వ్యాపించి వున్నాయని అంటారు శాస్త్రవేత్తలు. ఇవే ఎలక్ట్రాన్స్, న్యూట్రాన్స్, ప్రోటాన్స్. అదనంగా ఇంకా ఏవైనా తరంగాలు కూడా వుండి వుండవచ్చు. ఈ విద్యుత్ తరంగాల శక్తే ప్రపంచం అంతా ఆవరించి వున్నదని చెబుతారు. కానీ ఈ శక్తితరంగాలకు తనదైన అస్తిత్వం వున్నట్లు సైన్స్ చెప్పదు. ఈ శక్తి అస్తిత్వానికే ఒక 'ూబ్శీఎ్ఱఅష ుఱఙఱఅవ ఖష్ఱశీఅ' వుంది అని చెబుతారు భారతీయ యోగులు. ఈ ఆటోమెటిక్ డివైన్ యాక్షనే ప్రకృతి నియమాలకు అతీతంగా పనిచేయగలదని అనేక దృష్టాంతాలు వున్నాయి.ఈ విశ్వశక్తి సృష్టికి పూర్వం వున్న సత్యమే! సృష్టికి పూర్వం అంటే 'నేను' అనే అస్తిత్వం రూపు తీసుకోకముందు అని కూడా అనుకోవచ్చు. హిందూ, క్రిస్టియన్, ఇస్లాం, జైనం, బౌద్ధం అన్ని మతాల్లోనూ ఈ సనాతనమే వుంటుంది. ధర్మం అంటే ఈ సనాతన సత్యాన్ని చేరుకునే మార్గమే! ఈ మార్గాన్నే మతం అని కూడా అంటాం. సనాతనం స్పృహ లేకుండా ఏ మతమూ వుండటానికి వీలులేదు. ఈ లెక్కన సనాతన సత్యానికి అన్ని మతాలూ శాఖలే! వీటిలో హిందూమతం అతి ప్రాచీన శాఖ అయివుండడానికి అవకాశం వుంది. ఈ ప్రాచీన మతపు ఆనవాళ్లు ఇప్పటికీ వివిధ దేశాల చారిత్రక తవ్వకాలలో బయటపడుతూనే వున్నాయి. సనాతనం దృష్ట్యా సర్వమతాలూ సోదర మతాలే అని గుర్తించవలసిన అవసరం కూడా వుంది. ఫలానా మతమే ప్రపంచ మతం కావాలనే వెర్రివిశ్వాసాన్ని విడిచిపెట్టవలె. పలుమతాల సమాజాన్ని స్వాగతించవలెవిదేశీ మతాలు మతపరంగా కంటే జాతి పరంగా మూలాలు వెదుక్కోవడం వివేకవంతమైన చర్య. అరబ్బులు అఫ్ఘాన్ మీద దాడి చేయడంతో భారతదేశంలో ముస్లింల చరిత్ర మొదలవుతుంది. ముస్లింలది పదమూడు వందల ఏళ్ల చరిత్ర. పోర్చుగీసు క్రిస్టియన్లు కాలికట్, గోవాల మీద దాడి చేయడంతో భారతదేశంలో క్రిస్టియన్ల చరిత్ర మొదలవుతుంది. క్రిస్టియన్లది ఐదు వందల సంవత్సరాల చరిత్ర. హిందువుల చరిత్ర ఎన్ని ఏండ్లది? ఎన్ని వేల సంవత్సరాల నాటిది?హిందూమత చారిత్రక కాలంతో పోల్చినపుడు ఈ విదేశీ మతాల చారిత్రక కాలాలు కురచగానే వుంటాయి. ఈ కురచదనం ఈ నేలమీద వాటి వారసత్వాలను ప్రశ్నించే అవకాశం లేకపోలేదు.

# ఘనంగా మహర్షి వాల్మీకి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

### ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురంబ్యూరో చీఫ్ , మే 23,నంది పత్రిక** విద్యతోనే వాల్మీకి బోయ కులానికి, భావి తరాలకు నిజమైన గుర్తింపు లభిస్తుందని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. శనివారం అనంతపురం స్థానిక రుద్రంపేట బైపాస్ సమీపంలోని వాల్మీకి భవనంలో 'అనంతపురం జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం' ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. 2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనపరచిన వాల్మీకి బోయ విద్యార్థిని విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తొలుత మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి పేరుతో పిలవబడే వాల్మీకి బోయ కులానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. ప్రత్యేకంగా ఎలాంటి కులవృత్తి లేని మన సమాజానికి, మన పిల్లల భవిష్యత్తుకు విద్యే ఏకైక ఆయుధమని స్పష్టం చేశారు. చదువులో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి, తమ కుటుంబాలకే కాకుండా వాల్మీకి జాతి మొత్తానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి ప్రశంసా పత్రాలను, మెమెంటోలను అందజేశారు. ఈ గౌరవప్రదమైన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు మంగమ్మ పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అకులప్ప , ప్రధాన కార్యదర్శి చైతన్య కుమార్, కోశాధికారి పవన్ కుమార్ ,నేతృత్వం వహించారు. వాల్మీకి కుల పెద్దలు శ్రీ పామిడి వీరా, శ్రీ అకులప్ప , సంఘ ఇతర కార్యవర్గ సభ్యులు, వాల్మీకి ఉద్యోగ సంఘ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చాయిస్ ఈజ్ యువర్స్ మిస్టర్ జగన్‌రెడ్డి!

తమ కుటుంబంలో జరిగిన మూడు మరణాలను ప్రస్తావించడం ద్వారా మళ్లీ సానుభూతి పొందాలని జగన్ ప్రయత్నిస్తున్నారేమో తెలియదుగానీ తమ కుటుంబ రక్త చరిత్రను ఆయనే బయటపెట్టుకున్నారు. రాజారెడ్డి (వైఎస్ తండ్రి) ఎలాంటి వారు? ఎన్ని నేరాలు చేశారు? వంటి విషయాలను తాను సీఎం అయ్యాక ప్రజలు మరచిపోయేలా రాజశేఖరరెడ్డి చేయగలిగారు.పోయినోళ్లందరూ మంచోళ్లని సర్దుకుపోయే ఉదారవాదం మన నైజం కాబట్టే మరణానంతరం వైఎస్ 'మహానేతగా' మారిపోయారు. నిజానికి రాజారెడ్డి కంటే వైఎస్సే 'డేంజరస్' అని సీమకు చెందిన, మరీ ముఖ్యంగా కడపకు చెందిన ఆయన ప్రత్యర్థులు గజగజ వణుకుతూ వారికి ఎదురైన భయానక అనుభవాలను చెబుతుంటారు.వైఎస్ మరణాన్ని కొంతకాలం, వివేకానంద రెడ్డి హత్యను మరికొంత కాలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి తాను తులసి మొక్కను అని చెప్పుకోవడాన్ని మించిన జోక్ మరేమి ఉంటుంది?మనం మంచివాళ్లం అవునా కాదా అన్నది ముందుగా మన కుటుంబ సభ్యులే సర్టిఫికెట్ ఇవ్వాలి. జగన్ ఉత్తమ మానవుడు అని వైఎస్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరైనా సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు సమాధానం రావాలి కదా?నిజానికి వైఎస్ కుటుంబానికి ప్రారంభంలో ఆస్తిపాస్తులు పెద్దగా లేవు. రాజారెడ్డి తండ్రి వెంకటరెడ్డి చాలా చిన్న రైతు. రాజారెడ్డి ఫ్యాక్షన్ మార్గాన్ని ఎంచుకున్న తర్వాత వైఎస్ కుటుంబానికి ఆస్తులు సమకూరడం మొదలైంది. వైఎస్ సీఎం అయ్యాక జగన్ విన్యాసాలు చూశాం. ఈ దేశ చరిత్రలోనే ఎవరూ నిర్మించలేని విధంగా వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. పేర్ల పార్థసారథి రెడ్డి చెబుతున్నట్టుగా రాజారెడ్డి కుటుంబం రక్తపు కూడు తిని పెరిగిందన్న మాట!జగన్ గురువారం విలేకరుల సమావేశంలో నా పేరు కూడా ప్రస్తావించారు. పేరు ప్రస్తావనకే పరిమితం కాకుండా అమరావతిలో ప్లాట్ల కేటాయింపులో నా కుమారుడు, కుమార్తె అనుచిత లబ్ధి పొందినట్టుగా ఆరోపణలు చేశారు...నువ్వు ఆరోపణ చేయడం- నేను సమాధానం చెప్పడం కాదు గానీ, ఒక పని చేద్దాం! ప్లాట్ల కేటాయింపులో అధికారులను నేను గానీ, మా సిబ్బంది గానీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేసినట్టుగా జగన్ అండ్ కో రుజువు చేస్తే సదరు ప్లాట్లను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా ఇచ్చేస్తాం. జగన్ అండ్ కో మాత్రమే కాదు ఇతరులు ఎవరైనా మేం అనుచిత లబ్ధి పొందినట్టు రుజువు చేసినా సదరు ప్లాట్లను వారికి ఉచితంగా ఇచ్చేస్తాం. మేం తప్పు చేసినట్టు లేదా అయాచిత ప్రయోజనం పొందినట్టు రుజువు చేస్తే సదరు ప్లాట్లను జగన్‌కి ఇవ్వడానికి కూడా మేము సిద్ధం.తాను చేసిన ఆరోపణలపై జగన్‌కు నమ్మకం ఉంటే ఈ సవాలును స్వీకరించాలి. లేదంటే, మానవ జాతి పరిణామ క్రమంలోనే జగన్ వంటి వ్యక్తి మరొకరు ఉండరని మేం భావించాల్సి ఉంటుంది.ఒళ్లంతా బురద పులుముకున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను పూసుకున్న బురదను ఇతరులకు అంటించాలనుకుంటున్నారు. మానవ జాతిలో తనను మించిన ఉత్తమ పురుషుడు మరొకరు లేరని భ్రమిస్తున్న ఆయన, తనను వ్యతిరేకించే వారందరూ అవినీతిపరులని, హంతకులని చిత్రించే ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయితే ఉగాది పంచాంగ శ్రవణంలో ఆయన పిలిపించుకున్న పండితుడు ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పినట్టుగానే జగన్‌రెడ్డి గురువారంనాడు విలేకరుల సమావేశంలో చేసిన విన్యాసాలు ఆయనకే ఎదురు తగిలాయి. తన తాత రాజారెడ్డి హత్య, తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదాలను ప్రస్తావించడం ద్వారా జనం మరచిపోయిన విషయాలను ఆయన గుర్తుచేశారు. తమ కుటుంబంలో జరిగిన హత్యలతో పాటు కొన్ని దశాబ్దాలుగా తెలుగునాట జరిగిన అనేక హత్యల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పే ప్రయత్నం చేయడం ద్వారా 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అనే సామెతను గుర్తుచేశారు. నిజానికి జగన్‌రెడ్డి తాత వైఎస్ రాజారెడ్డి గురించి ఈ తరానికి తెలియదు. ఆయనను ఎవరు.. ఎందుకు హత్య చేశారో కూడా తెలియదు. హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన రాజశేఖరరెడ్డిని మహా నేతగా భావిస్తున్న ఈ తరం వారికి ఆయనకు కూడా ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సంగతి తెలియదు. ఇప్పుడు పాత విషయాలను ప్రస్తావించడం ద్వారా తండ్రీ తాతల నేపథ్యం గురించి ఈ తరం వారు తెలుసుకొనే పరిస్థితిని జగన్‌రెడ్డి కల్పించారు. వైసీపీ అంటే గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలి కాలంలో తరచుగా చురకలంటిస్తున్నారు. దీంతో జగన్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి హత్యా రాజకీయాలకు చంద్రబాబు పెట్టింది పేరు అని, తాను మంచోడు కనుకే తాత రాజారెడ్డిని చంపినవాళ్లు ప్రశాంతంగా బతకగలుగుతున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే రాజారెడ్డి వర్గీయులు చేసిన హత్యాయత్నం నుంచి ప్రాణాలతో బయటపడి ఆ తర్వాత తన వర్గీయులతో రాజారెడ్డిని చంపించిన పేర్ల పార్థసారథిరెడ్డి అప్పుడేం జరిగిందో కుండబద్దలు కొట్టారు.మొదట రాజారెడ్డి వర్గీయులు తనపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని, ఆ సందర్భంగా తన శరీరంపై 26 కత్తిపోట్లు పడ్డాయని, తాను చనిపోయాననుకొని వదిలి వెళ్లిపోయారని ఆయన వివరించారు. అనంతరం తన వర్గీయులు రాజారెడ్డిపై దాడి చేసి చంపారని ఆయన జరిగింది జరిగినట్టుగా చెప్పుకొచ్చారు. వైఎస్ కుటుంబం వల్ల తన కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కూడా ఆయన ఏకరువు పెట్టారు. పార్థసారథిరెడ్డిపై జరిగిన హత్యాయత్నం, ఆ తర్వాత జరిగిన రాజారెడ్డి హత్య ఫ్యాక్షన్ రాజకీయాలలో భాగమే! దాదాపు మూడు దశాబ్దాల క్రితం ఇవి జరిగాయి. అప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్నారు. ఇప్పుడు నేను అంత మంచివాడిని, ఇంత మంచివాడిని అని చెప్పుకొంటున్న జగన్మోహన్‌రెడ్డి అప్పట్లో తన తాత రాజారెడ్డిపై దాడి చేసిన వారిని చంపాలనుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్ రాజశేఖరరెడ్డి స్వయంగా అప్పటి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అందరూ కాకాగా పిలుచుకొనే దివంగత వెంకటస్వామి వద్ద ప్రస్తావించారు. 'మా నాన్నను చంపినవాళ్లను చంపుతానని మా వాడు కత్తి పట్టుకొని తిరుగుతున్నాడు. జరగరానిది జరిగితే నా రాజకీయ జీవితం దెబ్బతింటుంది. ఏదైనా సలహా ఇవ్వండి' అని కాకాను రాజశేఖరరెడ్డి అప్పట్లో కోరారు. ఈ విషయాన్ని దివంగత వెంకటస్వామి ఓ సందర్భంలో నా వద్ద ప్రస్తావించారు. 'నీ కొడుకుని పులివెందుల పరిసరాల్లో ఉండనివ్వొద్దు' అని తాను రాజశేఖరరెడ్డికి సూచించినట్టు కాకా తెలిపారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఇప్పుడు చెప్పుకొంటున్నట్టుగా అంత మంచోడు కాదని స్పష్టమవుతోంది. తండ్రి రాజశేఖరరెడ్డి అడ్డుపడి ఉండకపోతే జగన్‌రెడ్డి చేతులకు కూడా రక్తం అంటి ఉండేదన్నమాట! కత్తి చేతబట్టినవాడు ఆ కత్తికే బలవుతాడు అని అంటారు. అప్పట్లో రెండు వర్గాలకు నాయకత్వం వహించిన రాజారెడ్డి, పార్థసారథిరెడ్డి ఫ్యాక్షన్ దాడులు జరిపించారు. రాజారెడ్డి మరణించగా, పార్థసారథిరెడ్డి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇదంతా గతం. నిజానికి గురువారంనాడు ఏబీఎన్ డిబేట్‌లో పార్థసారథిరెడ్డి పాల్గొనే వరకు ఆయనే రాజారెడ్డిని చంపిన వారికి నాయకుడు అని ఈ తరానికి తెలియదు. రాజారెడ్డి హత్యా రాజకీయాలు చేసేవారన్న విషయం కూడా తెలియదు. ఇప్పుడు జగన్‌రెడ్డి పుణ్యమా అని వైఎస్ కుటుంబ నేర చరిత్ర గురించి తెలుసుకొనే అవకాశం ఈ తరానికి లభించింది. 20192024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలైన 'రాజారెడ్డి రాజ్యాంగం' అంటే ఏమిటో ఇప్పుడు జనబాహుళ్యానికి మరింతగా అర్థమవుతోంది.

**పాపాలే.. శాపాలై!** తన తండ్రి రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడంపై ఇప్పటికీ అనుమానాలు ఉన్నాయని జగన్‌రెడ్డి తాజాగా చెప్పడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో హైలెట్! ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి తన తండ్రి రాజశేఖరరెడ్డి మరణంపై అనుమానాలు ఉన్నాయని ఒక్కసారి కూడా చెప్పలేదు. నాటి సంఘటనపై విచారణ జరిపించే ఆలోచనా చేయలేదు. రాజశేఖరరెడ్డి మరణం వల్ల ప్రజల్లో పెల్లుబికిన సానుభూతిని తన రాజకీయ పరమపద సోపానానికి వాడుకున్న జగన్‌రెడ్డి, అధికారంలోకి రాగానే అన్నీ మరచిపోయారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజశేఖరరెడ్డి పేరు కూడా ప్రస్తావనకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాజశేఖరరెడ్డి మరణం తర్వాత హెలికాప్టర్ ప్రమాదం వెనుక కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ హస్తం ఉందని కొంతకాలం, ఆ తర్వాత రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ హస్తం ఉందని మరికొంత కాలం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. విచిత్రమేమిటంటే, అవినీతి కేసులలో జైలు జీవితం అనుభవించిన జగన్‌రెడ్డి బెయిల్ కోసం అదే సోనియాగాంధీని, అదే ముఖేశ్ అంబానీని ఆశ్రయించారు. ముఖ్యమంత్రి అయ్యాక ఈ ఇరువురి గురించి ఎక్కడా, ఎప్పుడూ ప్రస్తావించలేదు. పైగా ముఖేశ్ అంబానీని, ఆయన కుమారుడు అనంత్ అంబానీని తన ఇంటికి ఆహ్వానించి అతిథి మర్యాదలు చేశారు. ముఖేశ్ అంబానీ కోరికను మన్నించి పరిమళ్ నత్వానీకి తమ పార్టీ తరపున రాజ్యసభ టికెట్ ఇచ్చి సత్కరించారు. దీన్నిబట్టి హెలికాప్టర్ ప్రమాదం తర్వాత జగన్‌రెడ్డి చేసిన ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలని స్పష్టమవుతోంది. ఇంత కాలానికి మళ్లీ తండ్రి మరణంపై అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారంటే శవ రాజకీయాలకు మళ్లీ తెర లేస్తోందన్న మాట! ఇప్పుడు తాజాగా ఆయన చంద్రబాబుపై అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. అయితే ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఒక విషయం గమనించాలి. రాజారెడ్డి హత్య జరిగినప్పుడు ఆయనపై దాడి చేసిన వారిపై పగ తీర్చుకోవాలని భావించిన జగన్‌రెడ్డి, తన తండ్రి మరణం తర్వాత ఆరోపణలు ఎన్ని చేసినా పగ, ప్రతీకారాల జోలికి పోకుండా ముఖ్యమంత్రి పదవి కోసం అర్రులు చాచారు.



# పి జి ఆర్ ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరుబ్యూరో చీఫ్ , మే, 23 :నంది పత్రిక** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలలో అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించి పరిష్కార విధానం, అర్జీదారులు సంతృప్తి, అధికారుల ప్రవర్తనలను అర్జీదారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం సాయంత్రం నేరుగా ఫోన్ చేసి వారి అభిప్రాయాలను కలెక్టర్ ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెదపాడుకు చెందిన మెట్టపల్లి తులసి రత్న మణికంఠ స్వామి తన దరఖాస్తులో అప్పనవీడు పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణాన్ని కోరగా, సదరు రోడ్డు నిర్మాణానికి రూ.3. 50 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరిగిందని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని పంచాయతీ రాజ్ అధికారులు తెలియజేసారని మణికంఠ స్వామి తెలియజేసారు. కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామానికి చెందిన మన్నీడి సాయిబాబా తన దరఖాస్తులో కొయ్యలగూడెం ను మున్సిపాలిటీ గా ఏర్పాటుచేయాలని కోరగా, పంచాయతీరాజ్ కమీషనర్ నుండి స్పందన వచ్చిందన్నారు. జనగణన కార్యక్రమం దృష్ట్యా పునర్వ్యవస్థీకరణపై నిషేధం ఉందని, కావున కొయ్యలగూడెం నందు నూతన మున్సిపాలిటీ ఏర్పాటు సాధ్యపడదని తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు అందించిన అర్జీలను క్షేత్రస్థాయిలో అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. అర్జీదారుల వద్దకు వెళ్లి వారి సమస్యను సవివరంగా తెలుసుకుని నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారం విధానాన్ని అర్జీదారులతో నేరుగా ఫోన్ ద్వారా తెలుసుకుంటానని, పరిష్కార ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం ఉన్నదని తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.

# ఉపాధి హామీ పథకంలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఇన్సూరెన్స్ చెల్లించాలి.

### సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్



**కేసముద్రం, మే 23(నంది పత్రిక):**కేసముద్రం మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో చనిపోయిన కుటుంబాలను ఇన్సూరెన్స్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ శనివారం సీనియర్ అసిస్టెంట్ శంకర్ లాల్ కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు జరుగుర్తున్నాయని, పనిలో భాగంగా మే 19న ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న నేరెళ్ల సోమయ్య కు పని ప్రదేశంలో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తాకడంతో ఇంటికి వచ్చిన సోమయ్య అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మహబూబాబాద్ లోని ఏరియా హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి చనిపోయిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకొని, చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇచ్చి ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేసే చోట టెంటు సౌకర్యం మజ్జిగ ప్యాకెట్లు, చల్లని నీరు అందించాలని, వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జల్లే జయరాజు, నేరెళ్ల మురళి, మంజుల, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com